
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం12, ఫిబ్రవరి, 2023 | 16 పేజీలు


## రామప్పను సందర్శించిన విదేశీయులు



భక్తులతో కిటకిటలాడిన రామప్ప దేవాలయం 16లో..



2 లో..




## జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు..

# చర్యలు



మహిళా సంఘాలకు ప్రాధాన్యత
మండలానికి రెండు దుకాణాలు
స్త్రీ నిధి నుండి రుణాలు

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి సమాజంలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, విద్యా రంగాలలో ముందు వరుసలో నిలుస్తున్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలన్నింటిని మహిళలు ఉపయోగించుకుని ఆయా రంగాల్లో రాణిస్తున్నారు. మహిళా సాధికారతలో భాగంగా పాలకులు కూడా మహిళా సం క్షేమానికి పలు పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నారు. దీంతో మహిళలు ముందుకు వచ్చి తమ తమ సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికై జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఒక్కొక్క మండలంలో రెండు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా గ్రామీణా భివృద్ధిశాఖ అధికారులు నిర్ణయించారు. స్త్రీ నిధి నుండి ఒక్కొక్క దుకాణం ఏర్పాటుకు రూ. 3 లక్షలు రుణం ఇవ్వనున్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గాను మహిళా సంఘాలకు జనరిక్ ఔషదాల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణాలను మంజూరు చేసి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది.




2 లో..

## ఆరునెలల్లో పోడుపట్టాలు అని హామీ ఇచ్చిన

# సన్నాసి ఎవడు..?

- అసెంబ్లీ వేదికగా ఆదివాసీలకు అవమానం
- గిరిజనులను కబ్జాకోరులు, దురాక్రమణదారులు అని సీఎం ఎలా అంటారు
- ఒకప్పుడు డొక్కుస్కూటర్.. ఇప్పుడు విమానాలు కొనేస్థాయికి
- వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- 3700కి.మీ.మైలురాయి దాటిన ప్రజాప్రస్థానం పాదయాత్ర

2 లో..



నర్మెట/తరిగొప్పుల, ప్రభాతవార్త :
అసెంబ్లీ వేదికగా ఆదివాసీలకు అవమానం జరిగిందని, గిరిజనులను కబ్జాకోరులు, దురాక్రమణ దారులు అని సీఎం ఎలా అంటారని, ఆరునెలల్లో పోడుపట్టాలు అని హామీ ఇచ్చిన సన్నాసి ఎవడు అని వైఎస్ షర్మిళ ప్రశ్నించారు. జనగామ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర శనివారం 233వ రోజుకు చేరుకుంది. జనగామ జిల్లా నర్మెట మండలంలోని మరియపురం, తరిగొప్పుల, పోతారం మీదుగా సాగిన పాదయాత్రలో వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ వెన్నుపోటు దారుడని, ఆయనను మించిన మోసగాడు ఎవరూ లేరని ఆరోపించారు.

## ఇసుక మాఫియాకు అడ్డేది...



2లో..

- రోడ్లను కొల్లగొడుతున్న ఇసుక లారీలు
- అనుమతులు లేని లారీలు వెళ్తున్నా అధికారులకు పట్టింపేది..
- ఎన్ని చెక్‌పోస్టులు పెట్టినా .. పెనాల్టీ వేసినా ఫలితమేది
- దొంగ లారీల్లో ఇసుక రవాణాపై విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యం
- కాసులు కురిపిస్తున్న అక్రమ ఇసుక రవాణా

తాడ్వాయి, ప్రభాతవార్త :
ఇసుక అక్రమంగా తోడి మాఫియాకు అడ్డేది అని పలు మండలాల ప్రజా ప్రతినిధులు పలు సంఘాలు ప్రశ్నిస్తున్నారు. యద్దేశ్చగా రవాణా చేస్తుండడం ఆశ్చర్యం వేస్తుంది. గడిచిన నెల రోజులుగా మళ్ళీ ఇసుక లారీలు ప్రారంభమయ్యాయి.

# ఆరునెలల్లో పోడుపట్టాలు అని హామీ ఇచ్చిన సన్నాసి ఎవడు..?





(మొదటి పేజీ తరువాయి..)

హామీ ఇచ్చి మోసం చేయడం కేసీఆర్‌కు అలవాటేనని, అన్నీ చేతగాని వాగ్ధానాలు చేశారని షర్మిల అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి ఎనిమిదేళ్లయినా ఒక్క ఎకరాకు పోడుపట్టా ఇవ్వలేదని ఆరోపించారు. 2018లో ఇచినచన హామీని ఇంకా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019అసెంబ్లీలో ఆదివాసి బిడ్డల జన్మహక్కు అని అన్నారు. ఆరునెలల్లో ఇస్తామని నాలుగు ఏళ్లు దాటినా పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13లక్షల ఎకరాలకు ఇవ్వాల్సి ఉందన్నారు. పట్టాలు ఇవ్వకపోగా లక్షల ఎకరాల్లో ట్రెంచ్‌లు వేశారని, మొక్కలు నాటారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోడు భూముల సమస్య ఉందని కేసీఆర్‌కు తెలుసు అయినా గిరిజన బిడ్డలను అరిగోస పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. వేలమంది మీద కేసులు పెట్టారని, లాఠీచార్జిలు చేశారన్నారు. చంటి బిడ్డలని కూడా చూడకుండా మహిళలను కూడా జైల్లో పెట్టారని ఆరోపించారు. వారికి జైల్లో మంచినీళ్లుకూడా ఇవ్వకుండా నరకం చూపించారన్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా మాటలు మార్చడం తగదని, ఆదివాసీలకు ఎన్నికల సమయంలో పట్టాలు ఇస్తామని కేసీఆరే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ మాటలు దొరను నియంతను తలపిస్తున్నాయన్న ఆమె ఆదివాసీలు భూములు అడగడం న్యాయం కాదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆదివాసీలు దురాక్రమ దారులు అనిమాట్లాడుతున్నారు మరి మీరేంటి అని కేసీఆర్‌ను షర్మిల ప్రశ్నించారు. ధరణి పథకం పెట్టి తెలంగాణలో మీ కుటుంబం లక్షల ఎకరాలు దురాక్రమణ చేసిందని ఆరోపించారు. భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడింది మీరు అని విమర్శించారు. తెలంగాణ ఆస్తులను మీరే అమ్ముతున్నారని, ఆ అమ్మె హక్కు మీకు ఎవరు ఇచ్చారు..? అని నిలదీశారు. రాజీవ్ స్వగృహ భూములు మీరు అమ్మడం లేదా..? ప్రభుత్వ భూములు అమ్ముకోవడానికి మీకు అనుమతి ఎవరు ఇచ్చారు...? అని ప్రశ్నించారు. మీకు పోడుపట్టాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తంచేశారు. పోడు పట్టాలు ఇవ్వడానికి ఇన్ని షరతులు ఎందుకు..? మీ ఆస్తులు ఇస్తున్నారా..? మీ ఫామ్ హౌస్ ఇస్తున్నారా...? అని షర్మిల ఆగ్రహం వ్యక్తంచేశారు. పోడు భూములు గిరిజనుల ఆస్తులని, వారికి భేషరతుగా పట్టాలివ్వాల్సి ందేనని డిమాండ్ చేశారు.

**రికార్డు దిశగా ప్రజాప్రస్థానం పాదయాత్ర..:**

3700కి.మీ. మైలురాయి దాటిన ప్రజాప్రస్థానం పాదయాత్ర సరికొత్త రికార్డు దిశగా కదులుతుంది. ఈసందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు. అనంతరం షర్మిల మాట్లాడుతు 3700కిలోమీటర్లు నడిచింది నేనే అయినా నడిపించింది మీ అభిమానం అన్నారు. వైఎస్ఆర్‌కి మరణం లేదని మీ అభిమానం చూస్తుంటే అర్థమవుతుందన్నారు. ఐదేళ్లలో 46లక్షల పక్కా ఇళ్లు కట్టించారన్నారు. ముఖ్యమంత్రి అంటే వైఎస్ఆర్ అని.. ఇప్పుడున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈయన సీఎం కాదు మోసగాడని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. చరిత్రలో సచివాలయంకు రానీ ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని, తెలంగాణలో సాగేది ఫామ్ హౌజ్ పాలన అన్నారు. ఒకప్పుడు డొక్కుస్కూటర్‌లో తిరిగేవాడు ఇప్పుడు విమానాలు కొనేస్థాయికి ఎదిగారని, ప్రజలుఎలా బతుకుతున్నా ఆయనకు పట్టింపులేదు.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టింపులేదు. దొర ఎనిమిదేళ్ల పాలనలో 8వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. వరివేస్తే ఉరి అని చెప్పిన సన్నాసి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఉద్యమంలో గ్రూప్1 నోటిఫికేషన్ పడితే రాయద్దని, స్వరాష్ట్రంలో ఎన్నిగ్రూప్ 1 నోటిఫికేషన్లు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం నిద్రపోతుందని, తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేసేందుకే ఈ పాదయాత్ర అన్నారు.

# జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

మహిళల్లో అక్షరాస్యత శాతం పెంచడం, విద్యావకాశాలు కల్పించడం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడం ద్వారానే మహిళా సాధికారత సాధించవచ్చు. ఈ మేరకు అవకాశాలను సృష్టించడ ం, పలు స ంస్కరణలను తీసుకురావడంతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. స్థిరమైన అభివృద్ధి, మహిళా సాధికారతతోనే సాధ్యపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా పలు సంక్షేమ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తుంది. అందులో భాగంగానే మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేసి అవకాశాలు కల్పించడం, పలు పథకాల అమలులో వారికి ప్రాధాన్యతనివ్వడం ఉపాధిలో భాగంగా రుణాలు మంజూరు చేయడం వంటి అవకాశాలు కల్పించడంతో ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు దోహదపడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, మహిళా సమాఖ్యలకు కేటాయించడం, కుట్టు శిక్షణ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలులో మహిళలు ముందు వరుసలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికై జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఒక్కొక్క మండలంలో రెండు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు నిర్ణయించారు. స్త్రీ నిధి నుండి ఒక్కొక్క దుకాణం ఏర్పాటుకు రూ. 3 లక్షలు రుణం ఇవ్వనున్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గాను మహిళా సంఘాలకు జనరిక్ ఔషదాల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణాలను మంజూరు చేసి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. పేదలు అధిక ధరలు చెల్లించి మందులు కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. జనరిక్ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకు మందులు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక బలోపేతానికి తోడ్పడుతుంది. మండలాల్లో ఈ దుకాణాలు ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఒక దుకాణం మండల కేంద్రంలో, మరొకటి మేజర్ గ్రామపంచాయితీల్లో ఏర్పాటు చేసేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయ కూలీలు, పేదలు ఉంటున్న సంగతి తెలిసిందే. రోజు వారీ కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. జబ్బులకు గురైతే అధిక ధరలు చెల్లించి మందులు కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలోనే జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన వారు మాత్రమే ఈ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అర్హులు. సంఘ సభ్యులు, వారి బంధువులు ఎవరైనా డి. ఫార్మసీ, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ అర్హత ఉండాలి. రుణం పొందాలంటే మహిళా సమాఖ్య తీర్మానం అవసరం. సంబంధిత అధికారుల అనుమతి ఉండాలి. తీసుకున్న రుణాలను ఐదేళ్లలోపు నెలవారీగా తిరిగి చెల్లించాలి. ఈ మేరకు అధికారులు గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్యలకు అవగాహన కల్పిస్తున్నారు. మందుల దుకాణాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు తక్కువ ధరలకు మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోనున్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓ చాన్స్ ఇవ్వండి

ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి చాన్స్ ఇవ్వండంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో శనివారం జేక్కే-5 ఓపెన్ కాస్ట్ గని వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో భారీ దోపిడీ జరుగుతుందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే సింగరేణి దోపిడీపై విచారణ చేపడతామని, అందుకు తొలి సంతకం చేస్తామన్నారు. ఓపెన్‌కాస్ట్‌ను ప్రవేటకు ఇచ్చి దోపిడీకి తెర లేపారని తెలిపారు. దోపిడీ చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సింగరేణిలో రెగ్యూలర్ కార్మికులను తొలగించి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి ప్రభుత్వం శ్రమ దోపిడికి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. దీనికి ప్రధాన కారకుడు సీఎండీయేనని ఆరోపించారు. సీఎండీని ఎంత కాలం ఆ పదవిలో ఉంచుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి, బీఆర్ఎస్‌కు అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలను వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి కార్యదర్శి జగన్నాథం, మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, నాయకులు జానీ, దళ్‌సింగ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు అడ్డేది ...





(మొదటి పేజీ తరువాయి..)

మంగపేట మండలం వాజేడు, దుగ్గినేపల్లి ఏరియాల నుండి గోదావరిలోని ఇసుకను లారీలో తరలిస్తున్నారు. వందలాది లారీలు వెళ్తున్నాయి. అనుమతులు ఉన్నవి తక్కువ అక్రమంగా వెళ్ళేటివి ఎక్కువగా పోతున్నారు. జీరో దందా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ జీరో దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుకను తోడుకుని వెళ్తున్న లారీలకు అదుపు కోసం అటవీ శాఖ ఎన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా వెళ్తున్న లారీలకు క్వారీల నుండి తనిఖీ చేసే అధికారులు లేకపోవడంతో అడ్డు అదుపులేకుండా పోయింది. ఎవ్వరూ ఏమరనే ఉద్దేశ్యంతో ఇసుకను లారీల్లో తరలిస్తున్నారు.

**రోడ్లను కొళ్ళగొడుతున్న ఇసుక లారీలు**

లారీలు వరుసగా రైళ్ళను తలపించే విధంగా వెళ్తున్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళ్ళడం మూలంగా రోడ్లన్ని పగిలి గాడీలు పడి నాశనం అవుతున్నాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు బోల్తా పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. కొండపర్తి నుండి తాడ్వాయి దాకా చింతలమోరి నుండి చిన్నబోయిన పల్లిదాక రోడ్డంతా నాశనమై వాహనాలు నడవలేని విధంగా పాడైందంటున్నారు. రోడ్డు విషయాన్ని పట్టించుకోకపోవడం లేదంటున్నారు.

**ఇసుక లారీలపై విజిలెన్స్ తనిఖీలు ఏవీ**

గోదావరి నుండి తరలిస్తున్న ఇసుకపై విజిలెన్స్ అధికారుల పట్టింపులేదనే ఆరోపణలు వస్తున్నాయి. యద్దేశ్చగా లారీలు పోతుండగా కనీసం అధికారులు దృష్టి పెట్టిన దాఖలాలు లేవంటున్నారు. విజిలెన్స్ అధికారులు మాత్రం రహస్యంగా సమాచారం తెలుసుకుని పట్టణాలకే పరిమితం అయ్యారని విమర్శలు వస్తున్నాయి. గోదావరిలో అంచనాలకు మించిన ఇసుకను మిషన్‌లతో తోడి ఇసుక క్వారీల కమిటీల పొట్టగొట్టి లారీల్లో పడేస్తున్నారు. అనుమతులు తక్కువగా ఉండడం, అనుమతులు లేవని ఎక్కువగా వెళ్ళడం జరుగుతుందంటున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు, విజిలెన్స్ అధికారులు దాడులు చేయకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అని అంటున్నారు. ఇదిలా ఉండగా మైనింగ్ అధికారులు కూడా క్వారీల వద్దకు వెళ్ళకుండా పరిశీలించకపోవడం ఆశ్చర్యం వేస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా రాత్రిపగళ్ళు వెళ్తున్న ఇసుక లారీలపై కొరడా ఝులిపించి అదుపు చేయాల్సి ందిగా ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## డెస్క్ జర్నలిస్టులూ.. వర్కింగ్ జర్నలిస్టులే

ఖమ్మం, ప్రభాతవార్త

డెస్క్ జర్నలిస్టులు సైతం వర్కింగ్ జర్నలిస్టులేనని, జర్నలిస్టులకు కేటాయించే ఇండ్ల స్థలాల ప్రక్రియలో అర్హులైన అందరికీ అందుతాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులకు నిర్వ హంచే శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు వెళ్తున్న నేపథ్యంలో శనివారం ఖమ్మంలోని ఓ ప్రయివేట్ హోటల్‌లో టీయూడ బ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, బొల్లం శ్రీను, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్న బోయిన సాంబశిరావుల ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మారుతి సాగర్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాపురం శ్రీనివాస్, బొమ్మగాని వంశీ(పిచ్చయ్య) ఆధ్వర్యంలో అల్లం నారాయణకు మెమోరాండం అందజే శారు. ఈ కార ్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్య క్షులు రతన్, అచ్చిరెడ్డి, కోశాధికారి అంజి, లీడర్ల రాజేంద్రప్రసాద్, బిక్కి గోపి, యల మందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, పి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదవుతోపాటు క్రీడల్లో రాణించాలి

పాలకుర్తి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం అన్నారు. శనివారం మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బత్తిని దేవేందర్ పెంతల అశోక్ (ప్రోలీసు కానిస్టేబుళ్లు)లు వాలీబాల్ నెట్, వాలీబాల్ క్రీడాకారులకు టీషర్ట్స్‌ను అందచేశారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి ఎంతో ఉపయోగపడుతాయని, క్రీడలతో ఐకమత్యం, స్నేహాభావం పెరుగుతుందన్నారు. యువతను ప్రోత్సహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లను అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం



చిల్పూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను అర్చకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణంలో భాగంగా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీమాన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులందరికి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అన్నదాన దాతలు తరుణి, సంతోషి, ఆసిక, హాసిని, నిర్మల, హైదరబాద్ వాస్తవ్యులు అన్నదానం చేశారు.

# సోమయ్య కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : మండలకేంద్రంలో అందె సోమయ్య దశదిన కర్మ సందర్భంగా శనివారం వారి కుటుంబాన్ని దళితరత్న అందె యాకయ్య పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు అందె యాకయ్య, అందె చిన్నసోమయ్య, అందెసోమయ్య, సోమయ్య, విజయ్‌కుమార్, కుమార్, సతీస్, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### కారు-బైకు ఢీ.. ఒకరికి గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : కారు బైక్ ఢీకొని ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవాపూర్ గ్రామానికిచెందిన కందుల నాగేశ్వర్ రైల్వే గ్యాంగ్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, ఈ క్రమంలో విధులు ముగించుకుని శుక్రవారం రాత్రి స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తనబైక్ మీద రాఘవాపూర్‌కు వస్తున్న క్రమంలో బస్టాప్ దగ్గర రోడ్డు క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుంచి హన్మకొండకు వెళ్లుతున్న కారు బైక్‌ను ఢీకొట్టగా కందుల నాగేశ్వర్‌రావుకు గాయాలయ్యాయి.బాధితుని కుమారుడు కందుల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### వాలంటైన్స్ డేను బహిష్కరిద్దాం



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : ఈనెల 14న జరుపుకునే పాశ్చాత్య సంస్కృతి అయిన టువంటి వాలంటైన్స్‌డేను బహిష్కరించాలని కులాంతర వివాహ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పెసరు సారయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు విరుద్ధమైన వాలంటైన్స్‌డేను బహిష్కరించి ఫిబ్రవరి 14న పుల్వామా ఉగ్రవాద దాడిలో అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తూ వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకోవాలని తెలిపారు. దేశంకోసం తమ కుటుంబాలను విడిచి దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాన్ని పణంగా పెట్టి శత్రుమూకలతో పోరాడి దేశ ప్రజల ప్రాణాలను కాపాడే తరుణంలో ఉగ్రవాదుల పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటు ఆ రోజున వారికి నివాళులర్పించాలని సారయ్య కోరారు. అదే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### ప్రముఖ కవి బాపురెడ్డి మరణం సాహితిప్రపంచానికి తీరనిలోటు

జనగామ కల్చరల్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారి, ప్రముఖ కవి విమర్శకుడు జె.బాపురెడ్డి మరణం సాహితి ప్రపంచానికి తీరని లోటు అని కవి, కళాకారుడు మారోజు రాజేశ్వర్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూనే సాహితీ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కవిత్వాన్ని ఆస్వాదించే బాపురెడ్డి చైతన్యరేఖలు కవితా సంకలనం, పద్యకావ్యాలు, గేయాలు, నాటికలు, బాలగేయాలు, వచన కవిత్వం, విమర్శ తదితర ప్రక్రియల్లో నలభైకి పైగా పుస్తకాలు రచించారని, ఏపీ సాహిత్య అకాడమి అవార్డు, బాపురెడ్డి మృతిపట్ల రాజేశ్వర్ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు.

### దొంగలకు దేహశుద్ది చేసిన గ్రామస్తులు



ఖానాపురం, ఫిబ్రవరి, 11, ప్రభాతవార్త దొంగలకు గ్రామస్తులు దేహ శుద్ది చేసిన సంఘటన మండలంలోని చిలుకమ్మ తండాలో శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు గ్రామంలో అనుమానస్పదంగా సంచరిస్తుండటంతో గ్రామస్తులు ఎవరని ప్రశ్నించడంతో పొంతన లేని సమాదానం చెబుతూ పారిపోయే ప్రయత్నం చేయగా గ్రామస్తులు వారిని పట్టుకొని దేహ శుద్ది చేశారు. పోలీసులకు సమాచారం అందించారు. వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనం కూడా దొంగిలించిన వాహనం కావడంతో దొంగలుగా అనుమానించారు. పోలీసులు అక్కడికి చేరుకొని వారి వద్ద ఉన్న వస్తువులను తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగులలో చిల్లర డబ్బులతో పాటు పలు రకాల వస్తువులు ఉన్నాయని పోలీసులు వారిని పట్టుకొని సీసీఎఫ్ పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

### జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రఘునాథపల్లి క్రీడాకారుల ప్రతిభ



రఘునాథపల్లి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో గంట నర్సయ్య స్మారక జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో రఘునాథపల్లి క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి ద్వితీయ బహుమతి పొందిన సందర్భంగా శనివారం క్రీడాకారులను జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ అభినందించారు. కబడ్డీలో గెలుపొందిన బహుమతిని గ్రామపంచాయతీకి ఇవ్వడం జరిగింది. పోకల శివకుమార్ మాట్లాడుతూ రానున్న రోజులలో రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని ప్రథమ స్థానంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రఘునాథపల్లి క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన వారికి హామీ ఇచ్చారు.

### పంచాయతీ కార్యదర్శిపై దాడి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త గ్రామ పంచాయతీ కార్యదర్శిపై దాడి జరిగిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత కథనం మేరకు శ్యామ్ ప్రసాద్ అనే వ్యక్తి గ్రామానికి కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన గందు రాజు అనే వ్యక్తి తన ఇంటిని పేరు మార్పే విషయంలో గొడవ జరిగిందన్నారు. ఇదే విషయంలో సదరు వ్యక్తి పంచాయతీ కార్యదర్శిని నానా బూతులు తిట్టారన్నారు. చేయి చేసుకోవడమే కాక చంపుతానని బెదిరించాడన్నారు. దీంతో భయభ్రాంతులకు గురైన కార్యదర్శి వెంటనే 100 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కాగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**
**O.S.NO. 204 OF 2021**

BETWEEN:
E. NAGABHUSHANAM ..PLAINTIFF
AND
K. KAMALAMMA and others .. DEFENDANTS

To
D-23. G. JAGADEESHWAR RAO S/o. Ramanaiah, Aged about 51 years, Occ: Engineer, R/o. 9-2-69, Giramjipet,Warangal – 506002.
D-26. ARE VYTHARINI D/o. late Mohan Reddy, Aged about 36 years, Occ: House wife, R/o. H.No. 1-1-830, Sidharth Nagar, Kazipet, Warangal – 506003.
D-29. P. RADHIKA W/o. Narayana, Aged about 47 years, Occ: House Wife, R/o. H.No. 11-15-27, Narasampet Road, Warangal – 506002.

**NOTICE**

The plaintiff herein had filed the above suit for Partition and Separate Possession, Declaration to Declare the Agreement of Sale cum Irrevocable General Power of Attorneys and Sale Deeds as Null and Void with O.S.No.204 of 2021 on the file of the Principal District Judge, Malkajgiri, Medchal-Malkajgiri District against the defendants. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. The matter is posted to **27.02.2023 at 10.30 a.m.**. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
**A. ARVIND REDDY, ADVOCATE**

# పరకాల వార్త

## రాజీ మార్గమే రాజమార్గం

### పరకాల ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి షాలినిలింగం

పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీమార్గంలో వెళ్లి రాజమార్గాన్ని అనుసరించాలని పరకాల జూనియర్ సివిల్ జడ్జి షాలిని లింగం సూచించారు. శనివారం పరకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 210 కేసులను పరిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాక వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న నేరాలు, దొంగతనాలు, చేసిన వారు తమ తప్పు తెలుసుకునేలోగా ఏళ్ల తరబడి కాలయాపన జరిగిపోతుందని గుర్తు చేశారు. భార్యభర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు తమ చుట్టూ తిరుగుతున్నారని వీటిని పెద్దల సమక్షంలో రాజీచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధిర, ఏజీపీ పెండల భద్రయ్య, లోక్ ఆదాలత్ సభ్యుడు వెంకటరమణ, న్యాయవాదులు ఒంటేరు రాజమౌళి, బందెల స్వామి, దొగ్గెల రమేష్, వేణు, శ్రావణ్‌కుమార్, శంకర్, సురేష్‌కార్తిక్, ప్రవీణ్, డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బ్యాంకు అధికారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి

### తెలంగాణలో మహిళలు ఆర్థికంగా రాణించారు

### అసెంబ్లీలో పలు అంశాలపై ప్రసంగించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా మరి ఎవరు ఊహించని విధంగా పల్లెలు బాగుపరచడమే కాకుండా ఒక వైపు సంక్షేమం ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా తీసుకోవడం జరుగుతుందనీ పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శనివారం అసెంబ్లీలో పలు అంశాలపై ప్రస్తావించారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే గ్రామ వ్యవస్థను బాగుపడాలనే ఉద్దేశంతో గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తొలుత పరకాల



నియోజకవర్గంలోని గంగాదేవిపల్లి గ్రామాన్ని ఎంచుకోవడం పట్ల కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పనులు గ్రామాల స్వరూపమే మారిపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులంటే (సఫాయి కర్మచారుల) చులకన భావన ఉండేదని, నేడు స్వరాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ వారి వేతనాలను పెంచారన్నారు. గ్రామాలల్లో కుల సంఘాల భవనాలను మంజూరు చేయాలని, ఆర్థికంగా ఎదుగుతున్న మహిళలకు వెంటనే వారు సమావేశాలు ఏర్పాటుకు మహిళా భవనాలను కూడా వెంటనే మంజూరు చేయాలన్నారు. సంగెం మండల కేంద్రంలో ఉన్న రెండు మూడు అనుబంధ గ్రామాలను కూడా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల సంఘాలకు పలు జీవనోపాధి కల్పిస్తున్న సీఎం కేసిఆర్‌కి అన్ని వర్గాల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో ప్రభ్యత్వం కోసం పనిచేస్తున్న ఐకేపి, వీవోలు, ఆశాలు, ఆయాలను ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రతా సరైన వేతనాల సమస్యలు పరిష్కరించాలన్నారు. తెలంగాణలో జరుగుతన్న అభివృద్ధిని చూసి ఓర్వలేని తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తరన్నారు. కాళేశ్వరం జలాలలో ప్రతి గ్రామాల్లో మూడు పంటలు పండటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయండి

అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పినపాక నియోజకవర్గంలో రేపటినుండి చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలకేంద్రంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేట్టిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని, రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా మేడారం నుండి హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభించారని, జిల్లా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి పాయాత్ర కొరకు ఎదురు చూస్తున్నారని, నియోజకవర్గం నుండి భారీసంఖ్యలో పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, అశ్వాపురం మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య, బూర్గంపాడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మల్లెల మడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎం.డి ఖాన్, నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కనితి కృష్ణ, బీసీసెల్ మండల అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, కాకా రాములు, నర్సింహారావు, కరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## మసులుతున్న పరకాల రాజకీయం!

### అంతర్గత వ్యూహాలు... సెగ్మెంట్‌లో షురూ!

### మారనున్న సమీకరణాలు

పరకాల- ప్రభాతవార్త

ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరు ఊహించెదరు అన్న చందంగా రాజకీయ చందరంగం పరకాలలో పావులు కదుపుతోంది. ఈ రోజు ఓ పార్టీ... రేపో పార్టీ అన్న రీతిలో పరకాలలో రాజకీయం రాజుకుంటుంది. పరకాల సెగ్మెంట్‌లో అంతర్గత వ్యూహాలు చాలా బలంగా పనిచేస్తున్నాయనేది స్పష్టం అవుతోంది. సామదాన దండోపాయాలు ఈ రాజకీయ చదరంగంలో వ్యూహాత్మకంగా కదులుతున్నాయని విశదమవుతున్నది. ఇప్పటి వరకు కొత్తగా ఏర్పడి ప్రాంతీయ పార్టీలు రెండు పర్యాయాల కన్నా మించి అధికారం చలాయించలేదని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక ప్రధాన పార్టీకి చెందిన గాలి మాత్రమే తీవ్రంగా వీస్తోందని అంటున్నారు. ఆ సుడిగాలిలో అసంతృప్తి నాయయకులను ఆయా పార్టీల అనుయాయులను కలుపుకొని ఒడ్డుకు చేర్చుకునేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆ ప్రధాన పార్టీ అధికార పార్టీ పరాజయమే లక్ష్యంగా పెట్టుకొని తనదైన రీతిలో పావులు కదుపుతూ రాజకీయ చదరంగం ఆటకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఆ ప్రధాన పార్టీలో చేరిన నాయకులు పార్టీకి విజయం చేకూర్చాలని నిరంతరంగా ఆలోచిస్తున్నట్లు విశదమవుతోది. అధికార పార్టీని రాభోయే ఎన్నికల్లో ఉనికి లేకుండా చేయాలని ఆ ప్రధాన పార్టీ నేతలు ఛాలెంజింగ్‌గా తీసుకుంటున్నారు. ఒక్క గాలివానకు కుప్పకూలిన సామెతగా అధికార పార్టీని కూల్చివేయడమే ధ్యేయంగా నిరంతరంగా శ్రమిస్తూ తమ ప్రాధాన్యతను సాక్షాత్కరించుకుంటున్నారు. ఆ నేతలకు ఆ పార్టీ అనుచరణ గుణం కూడా సంపూర్ణ సహకారం అందిస్తోందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. కాగా రాభోయే రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు రసవత్తరంగా మారే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఓటరు మహాశయ ఫారా హుషార్..!

## ప్రజారంజక పాలన అందిస్తున్న మోదీ

### అన్నీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజారంజకంగా పరిపాలన కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శనివారం రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రజాగోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ 36, 37, 45 దామెర చెరువు, పొచమ్మ గుడి శక్తి కేంద్రం పద్మశాలి భవనం సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంఘ పురుషోత్తం, అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాలేరు పాలక్ పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రెండవసారి సుపరిపాలన దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. దేశంలో ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించి ఇచ్చే ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. స్థానిక సంస్థలలో కేవలం కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు, సీసీ రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామము లాంటి అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే ఏర్పడుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం



ఏర్పాటులో బిజెపి పార్టీ గల్లి నుండి డిల్లీ వరకు పోరాటం చేసి కీలక పాత్ర పోషించిందన్నారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు బిల్లుకు అనుకూలంగా బిజెపి ఓటు వేసినందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు చెప్పులు, పాస్ పుస్తకాలు పెట్టి ఎదురుచూసేవారన్నారు. రైతులకు ఎరువుల బాధ తీర్చేందుకు మూతబడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి పునర్ ప్రారంభించారన్నారు. అనంతరం డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచిత వ్యాక్సిన్ ఇచ్చి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన ఘనత మన ప్రధానిదన్నారు. దేశంలో ప్రధానమంత్రి పేద ప్రజలందరికీ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించే పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం అందకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా, గ్రానైట్ మాఫియా, లిక్కర్ మాఫియా లాంటి అన్నిట్లో ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబంతో పాటు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు ప్రమేయం ఉందన్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ పాలక డాక్టర్ సింరగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు 6వేల కేసిఆర్ కిట్లు, 6వేలు కలిపి 12వేల రూపాయలు ఇస్తుంటే టిఆర్ఎస్ ప్రబుత్వం ఇస్తున్నామంటూ ప్రతికలో కిట్లపై ప్రకటన చేయడం హాస్యాప్పదమన్నారు. బడుగు బలహీణ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, మండల ఇంచార్జి మేకల రాజవీరు, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, మామిళ్ల సారంగపాణి, ధర్నా నారాయణదాసు, ఆకుల రాంబాబు, దుబాసి వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, బండి మధు, మహిళా నాయకురాలు అయిత పద్మ, భూలక్ష్మి, మంద రమేశ్వర్, అల్లె నరేష్, రాము, చెరుకు సునీల్, మంతెన సంతోష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**-ఈ నెల 13న హైద్రాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల తిరుపతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర జాప్యానికి నిరసనగా ఈ నెల 13వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే జాతీయ రహదారి దిగ్భందాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల తిరుపతి మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగోలు గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ .. బిజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని ఆయన దుయ్యబట్టారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 13న హైద్రాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్భందం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించుటకు పిలుపునిచ్చారని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలంతా పాల్గొని మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నం కృష్ణ, గద్దల రమేష్, పొడుతూరి సారయ్య, కొత్తపల్లి సరిత, వెంకటమ్మ, కొడుతూరి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మల వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయండి

**-కరపత్రాల ద్వారా ప్రచారం చేసిన**



**ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఈ నెల 15,16,17 తేదీలలో చర్ల మండలంలోని నిర్వహించే శ్రీసమ్మక్క సారలమ్మ గ్రాండ్ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర శనివారం దుమ్ముగూడెం మండలంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కొర్సా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారని మొదటి బహుమతిగా రూ.20116, రెండవ బహుమతిగా 15,116, మూడవ బహుమతి రూ.10,116లను విజేతలకు బహుమతుల దాత కొర్సా వెంకటేశ్వరరావు అందించనున్నారని, ఈ నెల 14వ తేదీలోపు టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులు తమ టీం పేరులను నిర్వహణ కమిటీకి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**-హడ్రెడ్ బాల్ క్రికెట్ టోర్నీ విజేత సిసిఏ చర్ల**

చర్ల ప్రభాతవార్త:







క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, ఏజెన్సీ ప్రాంతంలోని యువతోల అపారమైన క్రీడా నైపుణ్యం దాగి ఉందని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిఐ బొడ్డు అశోక్ అన్నారు. స్థానిక గడివికోట క్రీడా మైదానంలో గత ఇరవై రెండు రోజులు హడ్రెడ్ బాల్ అంతరాష్ట్ర మెగా క్రికెట్ టోర్నీ అంత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. శనివారం మెగా ఫైనల్ మ్యాచ్ చర్ల సిసిఏ పెదముసిలేరు జట్టు తలపడ్డాయి. తొలుత బ్యాటింగన చేపట్టిన పెదముసిలేరు జట్టు నిర్ణీత ఇరవై ఓవర్లతో 19.4 నాలుగు ఓవర్లలలో 10 వికెట్ల నష్టానికి 122 పరుగులు సాధించి ఆలౌట్ కాగా 123 రన్స్ లక్షంత బ్యాటింగ్ ప్రారంభించిన చర్ల సిసిఏ జట్టు నిర్ణత ఓవర్లలో 19.1 బాల్‌లో తొమ్మిది వికెట్లె నష్టానికి 123 పరుగులు సాధించి విజయాన్ని సాధించింది. చివరి మూడు ఓవర్లలో బాల్ బాల్‌కి ఉత్కంఠ భరితంగా సాగింది. చివరి ఓవర్‌లో ఐదు బాల్స్‌కి ఐదు రన్స్ కొట్టాల్సి ఉండగా తొలి బంతినే సిక్సర్‌గా మలిచి విజయాన్ని సాధించారు. ఫైనల్ విజేతగా నిలిచిన సిసిఏ టీమ్ రూ.60వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందించారు. రన్నర్స్‌గా నిలిచిన పెదముసిలేరు టీమ్ రూ.30 వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేసారు. ఈ టోర్నికి ఐపిఎల్ ఢిల్లీ డేర్ డెవిల్స్ తరపున మ్యాచ్ ఆడిన అయ్యప్ప పాల్గొని ఫైనల్ మ్యాచ్ ఆడటం విశేషం. ఆయనను సిఐ అశోక్, పట్టణ ప్రముఖులు చీమలమర్రి మురళీ, ఎంపీపీ కోదండరామయ్య, కోసరాజు రాజా, శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి రామాంజనేయులు, ఉపసర్పంచ్ శిరిపురంపు శివ, దొడ్డి తాతారావు, దొడ్డా ప్రభుదాస్, రౌరు నరసింహారావు, సీనియర్ దొడ్డా ప్రభుదాస్, కోనూరు రుద్రకుమార్, పొనగంటి కృష్ణ తదితరులు అభినందించారు. క్రీడలు విజయవంతంగా ముగించడంతోపాటు ఈ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు మణికుమార్ రమణ మూర్తి దోణిలను పలువురు అభినందించాచరు. ఈ క్రీడల నిర్వహణకు సహకరించిన గ్రామస్తులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు పత్రికా విలేకర్లకు నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతుల తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల తెలియజేసే కార్యక్రమంలో భాగంగా శనివారం భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆదేశాలు మేరకు శనివారం బూర్గంపహాడ్ మండలం మేజర్ గ్రామపంచాయతీ సారపాక 192 పోలింగ్ బూత్‌లో సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళిలన తెలంగాణ ప్రభుత్వ పథకాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొనకంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆరన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ అందులో భాగంగా దళిత బంధు, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ సీఎం సహాయ నిధి హృద్ధాప్య వితంతు పింఛన్ ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ దేశానికిక ఆదర్శం. సారపాక పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, సారపాక పట్టణ యూత్ అధ్యక్షులు లక్ష్మిచైతన్యరెడ్డి, మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, యూత్ ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పంగి సురేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూదిపాక ఈశ్వరరావు, బిసి సెల్ సారపాక పట్టణ అధ్యక్షుడు వల్లెపు బొబ్బిలి, బిజ్జంకి కనకాచారి, మాల మహానాడు మండల అధ్యక్షుడు చెలికాని శివ, యూత్ నాయకులు భూక్య కృష్ణ, రాయల నరేంద్ర, భూక్య సురేష్, జీడిగుంట ఈశ్వరవు, గాడిద రాఘవులు, నాగ్ రవి, ఓర్సు సుబ్బారావు, దాసరి మోహన్‌రావు, ములకలపల్లి ప్రసాద్, శ్రీకాంత్, దార్ల ప్రేమ్‌కుమార్, భూక్య బద్రు, షేక్ అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంను మూడు పంచాయతీలుగా విభజన చేసే బిల్లును రద్దు చేయాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో**

**ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం గ్రామపంచాయతీని మూడు గ్రామపంచాయతీలుగా విభజన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి సంతకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ సంతకం పెట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణం ఇప్పటికే అన్ని రకాలుగా మోసపోయిందని పట్టణాన్ని మూడు ముక్కలు చేస్తూ ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా భద్రాచలం పట్టణంలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా మూడు ముక్కలు చేయడం దారుణం అని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీల విభజన అనే ప్రస్తావాన్ని అధికారులు గాని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని భద్రాచలం పట్టణం ఎటు చూసిన రెండు కిలో మీటర్ల పరిధిలో ఉందని పరిపాలన సౌలభ్యం అనే విషయం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ప్రసిద్ధిగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వాలు కంకణం కట్టుకుని ముక్కలు చెక్కలు చేస్తున్నాయని విమర్శించారు. భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామపంచాయతీలు చేయడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, తక్షణమే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరణ చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి అభివృద్ధి చెందాలంటే భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీ తెలంగాణకు ఇవ్వాల్సిన ఆవశ్యకత మరిచిపోయి ప్రభుత్వాలు కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను గందరగోళపరచడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఆధ్వర్యంలో పంచాయతీల విభజన బిల్లు ఉపసంహరించుకునేంతవరకు పోరాటం తప్పదని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి భద్రాచలం పట్టణ అస్తిత్వాన్ని సిపిఐ కాపాడు తుందని అన్నారు. సిపిఐ నాయకులు బల్ల సాయి కుమార్, మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వ నాథ్, గణేష్, కొలిపాక శివ, అందుర్తి వెంకట్, భైరు వరలక్ష్మి, హరీష్, ఫ్రాన్సిస్, గోసుల శ్రీనివాస్, కలగర ప్రదీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తుపాకీ రాముడి మాటల కేసీఆర్

**- పంట నష్టంపై పైసా చెల్లించని దుర్మార్గుడు కేసీఆర్ - ప్రతి పేదవాడి ఇల్లుకు 5 లక్షల ఆర్థిక సహాయం - పోడు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**
**- దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

హాత్‌సే హాత్ జూడో యాత్రలో భాగంగా శనివారం ఐదవ రోజు హనుమాన్‌తండ, ఇప్పల్‌తండ, ఏనుగల్‌తండా, కొండసముద్రం తండాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం వరకు పాద యాత్ర కొనసాగింది. తొలుత నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఐసిసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డికి ఆకులతండ వద్ద మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి హనుమాన్ దేవాల యంలో పూజలు నిర్వహించి, వీరతిలకం దిద్ది హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర కొనసాగిస్తూ పాదాచా రులను, రైతులను పొలాల్లో కూలీలను, పలకరిస్తూ వారి సమస్యలు వింటూ, భరోసానిస్తూ పాద యాత్ర చేసిన దొంతి గ్రామాల్లోకి చేరుకొని గ్రామ కూడలిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ లంబాడీ లను గిరిజన జాతిలో కలిపి నాలు గు శాతం రిజర్వేషన్ కల్పించి, గిరి జనుల సమగ్ర అభివృద్ధికి తోడ్ప డింది కాంగ్రెష్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజు రియం బర్స్‌మెంట్ కల్పించి దళిత, బడుగు, బలహీన గిరిజన జాతులు ఉన్నత విద్యను అభ్యాసించుటకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని, నేడు టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు మోసపూరిత వాగ్ధానాలే తప్పా చెప్పిన ఏ ఒక్క వాగ్ధానం నెరవేర్చలేదని దుయ్యబట్టారు. లంబాడీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని పోడు భూములకు పూర్తి స్థాయిలో నేనే కూర్చుని సర్వే చేసి పట్టాలిస్తానన్న కేసిఆర్ నేడు మెలిక పెడుతూ పోడు రైతులను వంచన చేస్తున్నాడని, ధరణి పేరుతో దళిత గిరిజన లంబాడీల భూములను లాక్కునే ప్రయత్నంలోనే కేసిఆర్ ప్రభుత్వం ఉందని, పేదవాడికి కనీసం గూడు కట్టించలేని అసమర్ధ ప్రభుత్వమని, రైతులు పండించిన పంటలను తగు సమయంలో కొనుగోలు చేయకుండా రైతులకు హరిగోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బస్తా ధాన్యానికి తరుగు పేరుతో నాలుగు కిలోలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. గత సంవత్సరం జనవరి 12న 2020లో వడగళ్ల వాన కురిసి నర్సంపేట నియోజకవర్గంలోని మిర్చి, మొక్కజొన్న పంటలు దాదాపు 16వేల ఎకరాల్లో పంట కొట్టుకుపోయి నష్టం జరిగితే ప్రచారం కోసం హుటాహుటిన నర్సంపేట ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని సైతం వెంటపెట్టుకొని పరిశీలన చేసి పేపర్ ఫోజులు కొట్టారు. తప్పా కొరక పెట్టింది ఏమి లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ 16 ఎకరాల పంట నష్టం జరిగిందని నిర్ధారించినప్పటికి 13 నెలలు గడిచిన పంట నష్టపోయిన రైతులకు ఒక్క పైసా కూడా నష్టపరిహారం చెల్లించలేని దివాలాకోరు ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు పోడు భూములను హక్కు పత్రాలు, పట్టాలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని గతంలో సేద్యం చేసుకునే ప్రతి రైతుకు భూమికి హక్కు పత్రాలు పట్టాలు ఇచ్చామని, రైతులకు సబ్సిడీ ఎరువులు విత్తనాలతో పాటు పనిముట్టు సైతం ఉచిత విద్యుత్ ఇచ్చామని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని కాంగ్రెస్ పాలనను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బీసీ సెల్ చైర్మన్ ఒర్సు తిరుపతి స్థానిక ఎంపిటిసి గంగిడి సాంబరెడ్డి, ఆకులతండ సర్పంచ్ రామునాయక్, నాచినపల్లి సర్పంచ్ మమత, రాజు, ముగింపుర ఎంపిటిసి చీకటి స్వరూప, ఓదెల గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, బూర సుమన్‌గౌడ్, వేముల నవీన్‌గౌడ్, ఇస్లావత్ పద్మాబాయి, ఆడెపు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నేర్పరితనమే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలబెడుతుంది



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

నేటి నేర్పరితనమే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలుపుతుందని డా.ఎర్ర విజయ్ కుమార్ డా.లక్ష్మినారాయణ అన్నారు. నేడు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి సహకారంతో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట వారు చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కెరీర్‌గైడెన్స్ వర్క్‌షాపు సంఘమిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు గొంగళ్ల అశోక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. నర్సంపేట డివిజన్‌లోని యువతీ, యువకులలో ఉన్న ఆసక్తులకు అనుగుణమైన కెరీర్ అవకాశాలు ఏవేవి ఉన్నాయో తెలియ జేయుటకు భారత ప్రభుత్వము, క్రీడా, యువ జన సర్వీసుల శాఖ అధీనంలోని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎర్ర విజయ్‌కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఉన్నత విద్య, విద్య అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై చర్చించారు. డా.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫేసర్ స్వయం ఉపాధి రంగాలపై యువతులతో చర్చించి రాభోయే కాలపు సదావకాశాలను తెలియపరిచారు. అదేవిధంగా లీడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ భాస్కరాచారి, విద్యారంగంలో బ్యాంకింగ్ సేవల ఆవశ్యకత, విద్యారుణాలు, బ్యాంకింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు, ఫైనాన్స్ లిటరసీ, ప్రజోపయోగకర పథకాల గురించి వివరించారు. సంఘమిత్ర సలహాదారు ఇట్టమల్ల చంద్రయ్య, చిన్నతరహా పరిశ్రమలు కుట్టు పరిశ్రమల ద్వారా యువతులకు ఉపాధి మార్గాలను పొందడం, స్వశక్తితో సమాజంలో ఆర్థిక రంగంలో ఎలా నిలదొక్కుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం, సంఘమిత్ర అధ్యక్షుడు తోట రవి, సెక్రటరీ పెండ్యాల రాకేష్, వాలంటీర్లు, రంజిత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఎదురబోయిన రేణుక- వీరమల్లు దంపతుల కుమారుడు రవిచరణ్ ఇటీవలే అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాదిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ ఎంపిపి, మాజీ జడ్పిటిసి జక్క అశోక్, జున్నుతుల రాంరెడ్డిలు ఆదివారం పరామర్శించారు. అలాగే తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు బొంత శ్రీనివాస్, రాసమల్ల సతీష్, బండి ఉపేందర్, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, చింతకాయల నరేందర్, ఎదురబోయిన విజయ్ తదితరులు ఉన్నారు.

**ఆటో యూనియన్ ఆధ్వర్యంలో....**

కాగా మండలంలోని జల్లి గ్రామంలో ఆటో యూనియన్ కార్మికులు బాదిత కుటుంబానికి సహకారం అందించారు. గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు వంగపండ్ల పెద్దరాజు కుమారుడు ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ మేరకు చెన్నారావుపేట ఆటో యూనియన్ అధ్యక్షులు చింత ఉపేందర్, ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, కార్యదర్శి ముదురుకోల బిక్షపతి,



క్యాషియర్ కందిక శేఖర్‌ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూపాయలు పదివేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండిబాషా, దుడ్డె శోభన్, సభ్యులు గుర్రం బిక్షపతి, చిలుపూరి నగేష్, మాదాసి రాజేందర్, కొరెడ్ల రవి, మంచాల భాస్కర్, సింగిరెడ్డి అనిల్ పాల్గొన్నారు.




## కడుపు కోతలపై కన్నెర్రచేసిన జిల్లా వైద్యాధికారి



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

అమాయక గర్భిణీ స్త్రీలపై కడుపు కోతలు కోసే డాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని స్కానింగ్ మిషన్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అబార్షన్లు చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా బాలాజీ ఆసుపత్రిలో డాక్టర్ ఈ మధ్యకాలంలో కాసులకు కక్కుర్తిపడి అబార్షన్లు చేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. పట్టణంలో ఉన్న వైద్యాధికారులు ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఒక వేళ అబార్షన్లు జరిగినట్లు నిర్ధారణ జరిగితే పిసిపిఎన్‌డిటి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు జిల్లా ఉపవైద్యాధికారి ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

నేషనల్ లోక్ అదాలత్ భాగంగా నర్సంపేట కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జర్జ్ సాయికుమార్ మరియు జూనియర్ సివిల్ జడ్జి పి.శిరీష రెండు బెంచ్‌లను ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి సాయి కుమార్ మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో ఇద్దరు రాజీ పడితే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడుతుంది అని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, తాలూక లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్స్ మోటూరి రవి, ఠాకూర్ సునీత, సీనియర్ న్యాయవాదులు తండా సారంగపాణి, షైక్ రహిముద్దిన్, కోడిదెల సంజయ్ కుమార్, పుట్టపాక రవి, సిలువేరు కిరణ్, అంబటి రాజ్ కుమార్, పోలీసు అధికారులు, బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

## ఐదేండ్ల బాలికపై అత్యాచారం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఐదేళ్ల చిన్నారి బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన మండలంలోని ఓ గ్రామంలో శనివారం నెలకొంది. బాదిత కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం పాఠశాలకు సెలువు కావడంతో బాలిక తల్లితో వ్యవసాయ బావివద్దకు వెళ్లిందన్నారు. చెంతనే ఉన్నటువంటి పంట పొలంలో ఓ ప్రబుద్ధుడు బాలికకు చాక్లెట్లు ఇస్తానని తీసుకెళ్లాడన్నారు. అనంతరం అక్కడే బాలికలపై అత్యాచారానికి ఒడిగట్టాడన్నారు. అనంతరం చిన్నారి బాలిక తల్లివద్దకు వచ్చి ఏడుస్తూ మొత్తుకుందన్నారు. ఇదే విషయంపై బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన వ్యక్తిపై సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# గ్రామ కార్యదర్శుల ఇష్టా రాజ్యం

**గ్రామ సభల తీర్మాణాలు లేకుండానే కాంట్రాక్ట్ పనులు**

**అధికార ప్రతిపక్ష నాయకుల కుమ్మక్కు**



**మంగపేట ఫిబ్రవరి11, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని గ్రామ కార్యదర్శులు తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని గ్రామ సభల్లో తీర్మాణం చేయకుండా వారికి నచ్చిన వారికి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నారని దీనిలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకులు కుమ్మక్కై పనులను పంచుకుంటున్నారని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్‌పాషా శనివారం ఒక సమావేశంలో విమర్శించారు.

మంగపేట మండలంలోని గ్రామ పంచాయితీల్లో ఎటువంటి పనులు చేయాలన్నా ముందుగా గ్రామ సభలు నిర్వహించి ఆగ్రామ సభల్లో వివరాలు వెల్లడించి అది గ్రామస్తులకు ఆమోదమైతేనే తీర్మాణం చేసి సంబంధిత వ్యక్తులకు పనులను అప్పగిస్తారు ఈవిధంగా ఉంటుందని అయితే కొందరు కార్యదర్శులు గ్రామ సభలను నిర్వహించకుండా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు పనులను అప్పగిస్తున్నారని యాకూబ్‌పాషా ఆరోపించారు. మంగపేట మండలం లో గత 15సంవత్సరాలకు పైగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగక పోవడంతో గ్రామ కార్యదర్శులకే పెత్తనాన్ని అప్పగించారని వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు చేసిన నిధులను గ్రామ సభల ఆమోద తీర్మాణం లేకుండానే పనులను అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలల్లో అభి వృద్ది కార్యక్రమాలు చేపట్టాలంటే తప్పనిసరిగా గ్రామ సభల్లో తీర్మానం చేయాలని లేకుంటే ఆపనులకు లెక్క ఉండదని ఇదే కాకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వారికి నచ్చిన విధంగా గ్రామ సభల్లో తీర్మాణం చేయకుండా వీడీసీలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఇక నుండి గ్రామ సభల్లో తీర్మాణాలు లేకుండా వీడీసీలు ఇస్తే జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ హుస్సెన్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కోతకు వెళ్ళిన సబ్ రిజిస్టార్ తస్లీమా



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధి చిన్న గుంటూరుపల్లికి చెందిన బానోత్ సమ్మయ్య జ్యోతి దంపతుల మిరప తోటకు వెళ్లి కూలీలతో కలిసి మిరపకాయలు కోశారు. మధ్యాహ్నం మహిళ కూలీలతో కలిసి అన్నం తిన్నారు. రోజంతా పని చేసినందుకు గాను వచ్చిన కూలీ డబ్బులు రూ.250తో మరికొన్ని కలిపి మరొకరికి అందించారు. వారంతా సెలవులో ఇలా వ్యవసాయ పనులు చేసి వచ్చిన కూలీ డబ్బులతో పేదలకు సాయం చేయడం తస్లీమా ప్రవృత్తిగా భావిస్తారు. దేశానికి అన్నం పెట్టే రైతులపై మక్కువతో ప్రతి సెలవురోజున వ్యవసాయ పనులు చేస్తూ రైతులకు చేదోడు, వాదోడుగా నిలుస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, కూలీలతో మమేకమై వారితో కలిసి పని చేయడంతో కూలీలు ఆనందం వ్యక్తం చేవారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించి బీజేపీ నాయకుడు



**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల పరిధిలోని దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన కూలీలు శుక్రవారం వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామం వద్ద ఆటో బోల్తా పడిన సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను శనివారం ఏటూర్‌నాగారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గండేపల్లి సత్యం దొడ్ల కొత్తూరు గ్రామాన్ని సందర్శించి గాయపడిన బాధిత కుటుంబాల వారిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ. 1 లక్ష చొప్పున ఇచ్చి బాధితులను ఆదుకోవాలని కోరారు. వారికి మెరుగైన కోసం ఈ సహాయం ఉపయోగ పడ తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలేందర్, కిషాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శక్తి కేంద్రాల ఇంచార్జి వావివాల జనార్ధన్,షాపల్లి బూత్ అధ్యక్షులు మాదరి రమేష్, దొడ్ల కొత్తూరు బూత్ అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తులు ఏకం కావాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తులు ఏకం కావాలని మోకు దెబ్బ రమేష్ గౌడ్ అన్నారు.గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ పొలిట్ బ్యూరోమెంబర్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణం లోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో శనివారం మోకు దెబ్బ-2023 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గీత కార్మికులకు చనిపోయాక ఇచ్చే ఎక్స్ గ్రేషియా కన్న బ్రతికుండగానే 10 లక్షలు గీత బంధు ఇవ్వాలని,మోపెడ్‌లు ఇవ్వాలని, మెడికల్ బోర్డు ఎత్తివేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, సొల్తీ సారయ్య గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, రామగోని సుధా కర్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, వడ్లకొండ రాజు గౌడ్, దుద్దె వికాస్ గౌడ్, గోడిశాల భిక్షపతి గౌడ్, పర్ష ప్రశాంత్ గౌడ్, మోడెం ఎల్లా గౌడ్, వేముల సారంగం గౌడ్, చంద్రమౌళి గౌడ్, కోల తిరుపతి గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా అబ్జల్ పాషా



**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా అబ్జల్‌పాషా (టీవీ 5)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని 2023-2025 సంవత్సరానికి గాను పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అలువాల శ్రీనివాస్, కోశాధికారిగా పట్టు గోపి, గౌరవ అధ్యక్షులుగా నూకా ప్రభాకర్, ముఖ్య సలహాదారుగా చింతలపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎంపెల్లి లకుమయ్య, ఎగ్గడి వెంకటేశ్వర్లు, బొలిసాని గౌరిశంకర్, కుదురుపాక రాజేష్, సహాయ కార్యదర్శులుగా ఎంపెల్లి ముకేష్, ఇర్సవడ్ల భిక్షపతి, సాయిరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా బోడ సత్యం, గణపనేని చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెండ్యాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా కందుకూరి రవి, పర్వతాల రమేష్, ప్రతాప్, తిరుమల్, సాయి, శ్రీను, గోవర్ధన్‌రెడ్డి, గంగాధర్, గంజి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అలేం సమ్మయ్య భౌతికాయానికి ఘననివాళి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కన్నాయిగూడెం గ్రామసర్పంచ్ అలేం ప్రభాకర్ తండ్రి అల్లేం సమ్మయ్య ఇటీవల శుక్రవారం రోజున వరంగల్, ఎంజిఎమ్ హాస్పటల్లో అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు ఉదయం స్థానిక బిఆర్ఎస్ నాయకులు సమాచారం మేరకు గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు, భూపాలపల్లి జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, కన్నాయిగూడెం గ్రామానికి వెళ్లి స్థానిక నాయకులతో కలిసి సమ్మయ్య స్వగృహంలో ఆయన భౌతికాయానికి పూలమాల వేసి నివ్వాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సమ్మయ్య భార్య చెంద్రమ్మ, కుమారులు ప్రభాకర్, నాగరాజు, నర్సింహయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి సమ్మయ్య మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి, బీఆర్ఎస్ పార్టీ అలేం సమ్మయ్య కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రేవుల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసంపెల్లి రాంబాబు, మండల రైతు సమన్వయ కమిటీ సభ్యులు తడకల మధుకర్, బొగ్గం బాబు, కుర్సం బాబు, లక్ష్మయ్య, తోలేం రామారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జోలికొస్తే సహించేదిలేదు

**-అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకులు**



మంగపేట రూరల్ ప్రభాతవార్త: సోషల్ మీడియా వేదికగా రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేర్కర్‌పై చంపుతా నంటూ అనుచితంగా మాట్లాడిన మనువాద మతోన్మాది హమారా ప్రసాద్ పై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మంగపేట మండల అంబేద్కర్ సంఘం, దళిత ప్రజా కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దుర్మా ర్గమైన దారుణమైన వ్యాఖ్యలు మరొకరు ఇలా మాట్లాడకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మనువాద మతోన్మాది హమారా ప్రసాద్ నిరంతరం తాను చేస్తున్న చిల్లర పనులకు తోడుగా వ్యక్తిగత పాపులారిటీని పెంచుకో వడం కోసం రాజ్యాంగ నిర్మాత పైనే ఖండ కావరమెక్కి మాట్లా డటం దేశ ప్రతిష్టకే అవమాన కరమని, హమారా ప్రసాద్‌పై పీడీ యక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాల న్నారు. ప్రజల మధ్య కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ వారిపై దేశ నాయకులను ఉపయోగిం చుకునే ఇలాంటి ఉన్మాదులను కఠినంగా శిక్షించాలన్నారు. వారు డిమాండ్ చేశారు. బాబా సాహెబ్‌ను చంపుతానని మొరగ డమే కాక, గాంధీని చంపిన గాడ్సే వారసుడిగా ప్రకటించుకోవడం తన మత ఉన్మాదాన్ని తెలియజేస్తోంద న్నారు. అంబేద్కర్ బ్రతికి ఉంటే గాంధీని గాడ్సే కాల్చినట్టే నేను కూడా అంబేద్కర్‌ని కాల్చి చంపే వాడినని బహిరంగంగా ప్రకటిం చడాన్ని ఉపేక్షించరాదన్నారు. ఇది జాతికి జరిగిన అవమానంగా పరిగణించి ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బసరికాని హరికృష్ణ, పగిడేపల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ విగ్రహదాత చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గంగెర్ల రాజారత్నం, రాజమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, పరిక శ్రీను, గుగిల్ల సురేష్, మైప లాలయ్య, ఎడ్ల నరేష్, ఎడ్ల శ్రీనివాస్, బోడ శ్రీను, బోడ బొర్రయ్య, కాస్ప ముకుందాం, బోడ రామచంద్రం, జైభీమ్ రాంమోహ, ఇసంపెల్లి సురేందర్, చిక్కుల శ్రీకాంత్, చిట్యాల రాజశేఖర్, బోడ జయరాజు, బోడ శ్రీనివాసు, మేడపల్లి శశికుమార్, బోడ సతీష్, ఎల్ఫి కిరణ్, దొల్లి ప్రవీణ్, మేమొరం శ్రీనివాస్, దోలి విజయశేఖర్, బంటు విశ్వనాథం, కూకట్ల శ్రీనివాస్, జనపట్ల జయరాజ్, జంగబాను చందర్, దాసరి ఎల్లయ్య, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌ను పరామర్శించిన దొంతి



నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: నర్సంపేట డివిజన్ ఎబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బూర వేణుగౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం బూర వేణు ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి కిరణ్, దండెం రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో బియ్యం పంపిణి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన పోడెం రామస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు అడుప నర్సింగరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన బిక్షపతి, కుక్కల సాంబయ్య, దారభాస్కర్, శీలం సాంబయ్య, మేడి సాంబయ్య, రాములు, తదితరులు ఉన్నారు.

## హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

**-గుర్రేవుల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మధుకర్**



కన్నాయిగూడెం ప్రభాతవార్త: నవభారత రత్న ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తే భౌతిక దాడులు తప్పవు. కోట్లాది ప్రజల ఆరాధ్య దైవం, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘాల డిమాండ్ చేశారు. అంబేద్కర్ బతికుంటే గాడ్సేనై చంపేస్తా అంటూ దళిత బహుజన మనోభావాలు దెబ్బతీసేలా తీవ్ర పదజాలంతో అహంకార ధోరణితో మాట్లాడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం గుర్రేవుల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మధుకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అంటే ఒక వ్యక్తి కాదని ప్రపంచమే స్ఫూర్తి పొందుతున్న సామాజిక ఉద్యమ శక్తి అని అన్నారు. అంబేద్కర్ పాద దూళికి కూడా సరితూగాలేని వ్యక్తులు సోషల్ మీడియాలో పేరు కోసం మహనీయుడు అంబేద్కర్‌పై దూషణలు చేయడం సిగ్గు చేటు అని అన్నారు. అణగారిన ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపేందుకు తన జీవితం త్యాగం చేసిన త్యాగధనుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ వాదులను అవమానపరిచేలా మాట్లాడితే భౌతిక దాడులు తప్పవు అని హెచ్చరించారు.




## అడక్కసి పదమును వెంటనే తొలగించాలి



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : ఆడక్కసి పేరుతో ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్న దృష్ట్యా ఆ పదమును వెంటనే తొలగించాలని శనివారం హన్మకొండలోని ఏకశిల పార్కులో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయసంఘం వరంగల్ జిల్లా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఫీడర్ క్యాడర్‌లోఓపెన్ కేటగిరిలో భర్తీ అయిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులను ప్రమోషన్లలో కూడా ఓపెన్ కేటగిరిలోనే నింపాలని, అడక్కసి అనే పదాన్ని తొలగిస్తూ ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు పదిశాతం, బీసీలకు 27శాతంరిజర్వు చేస్తూ మిగతా ఖాళీ పోస్టులలో అన్నివర్గాల వారికి అనగా ఎస్సీ,ఎస్టీ, బీసీ ఓసీలతోపాటుగా సమాన అవకాశాలు కల్పించాలని తీర్మానించేశారు. సమావేశంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయసంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధులు చాగంటి ప్రభాకర్, బొచ్చురఘుపతి, కత్తికుమారస్వామి, చెడుపాక కృష్ణమూర్తి, ధరావతకిరియా నాయక్, బానోతు నరసింహ, రమేష్, సర్దార్, కరుణాకర్, తిరుపతి, రంజిత్ పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : వరంగల్‌లో నెలకొల్పబడుతున్న పీరియాడికల్ ఓవర్ హాలింగ్ షెడ్‌ని రైల్వే వ్యాగన్ మాన్యు ఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవకి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు లేఖ ద్వారా కృతజ్ఞతలు తెలియచేశారు. పీఓహెచ్‌ని రైల్వే వా హ్యగన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుగా అప్‌గ్రేడ్ చేసి 521 పకోట్ల రూపాయలను కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రాజెక్టుకోసం 150 ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వలన వేలాది ఉద్యోగాల కల్పన జరుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అలాగే కాజీపేట జంక్షన్‌ని రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని విజ్ఞప్తిచేశారు. కాజీ పేట రైల్వే డివిజన్ సాధించే విధంగా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్‌రెడ్డికి రూట్‌మ్యాప్ అందచేసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : హాత్ సే హాత్ జోడో యాత్రరూట్ మ్యాప్‌ను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి అందచేసి నట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శనివారం తెలిపారు. ఈసందర్భ ంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్రను కొనసాగించే విషయంలో రూట్ మ్యాప్‌ను తయారుచేసి అధ్యక్షునికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందరితో చర్చించి త్వరలో తేదీ నిర్ణయిస్తా మని అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తనకు చెప్పడం జరిగిందని ఇందిర తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన ఘనత కెసిఆర్‌దే

### రాష్ట్రంలో ప్రజల అరిగోస పడుతుంటే కెసిఆర్ దేశంతో తిరుగుతున్నాడు

### కెసిఆర్ కుటుంబం రాష్ట్రంను దోచుకున్నది చాలక దేశం మీద పడ్డాడు

### కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీస్తా అన్నాడట కెసిఆర్ లాంటోడు

### కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సరేఖ మురళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి కల్వకుంట్ల కుటుంబం నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సరేఖ మురళీధర్ రావు అన్నారు, శనివారం 23వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చిప్ప వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హాత్ సే భాత్ జోడో యాత్రను మూడోరోజులో భాగంగా స్తానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లోని గోపాల్ స్వామి గుడి, మట్టెవాడ, కోత్తవాడ ప్రతి కాలనీలో పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తూర్పులో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు సహచర నాయకుల భూకబ్జాలు పెరిగి పోయాయని సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. డివిజన్‌లో ఎక్కడ తిరిగినా డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ వ్యవస్థ, ప్రదాన కూడలిలో కనీసం డస్ట్ బిన్నులు కూడా లేని పరిస్థితిలో నగరంలోని డివిజన్లు ఉన్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిలో తూర్పు ముందంజలో ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రజల మనోభావాలతో ఆడుకోవడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పరిపాటిగా మారిందని అన్నారు. వీధి దీపాలు కూడా సరిగా లేవని దోంగల భయం, భూ కబ్జాదారుల భయం నగర ప్రజలను వెంటాడుందని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే నరేందర్ వరంగల్ తూర్పు ప్రజలకు వివరించాలని అన్నారు. ఇప్పటి వరకు చేసిన పనులకు కాంట్రాక్టర్లను కమీషన్ల పేరుతో పీడించు కోవడంతో చేసిన పనులు నాసిరంకంతో అసంపూర్తిగా పూర్తి చేశారని అన్నారు. ఆరునెలలకు ఒకసారి పన్నులు మూడునెలలకు ఒకసారి కరెంటు బిల్లులు పెంచుతూ ప్రజలపై అదిక భారం మోపుతున్నారని ప్రజలు కనీస అభవృద్ధి మాత్రం గాలికి వదిలేసారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తేనే తూర్పులో అభివృద్ధితో తూర్పులో పూర్వ వైభవం తీసుకు వస్తామని అన్నారు. ఎవరూ అధికార పార్టీ నాయకులకు భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట కొండా దంపతులు ఉన్నారన్నది మరిచి పోవద్దని హామీ ఇచ్చారు.





# వరంగల్ వార్త

## మట్టిలో మాణిక్యం పసునూరి వైష్ణవి

**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** బాలురే కాదు బాలికలు కూడా ఏదైనా సాదించవచ్చని ధృడ సంకల్పంతో ఆటల్లో చదువులో ముందకు దూసుకు పోతోంది గాడిపెల్లికి చెందిన పసునూరి కర్ణ భాస్కర్‌ల కూతురు పసునూరి వైష్ణవి. కార్పోరేట్ స్కూల్ కాదు కాన్వెంట్ హైస్కూల్ అంతకన్నా కాదు ఓ ప్రభుత్వం అందిస్తున్న కస్తూర్బా గాంధీ పర్వతగిరి బాలికల పాఠశాలలో ప్రబుత్వం సౌకర్యాలను అందిపుచ్చుకుని గురువుల ప్రోత్సాహంతో నర్సంపేటలో జరిగిన కరాటే పోటీల్లో తన సత్తా చాటుకుని ప్రధమ సాన్థనం కైవసం చేసుకుంది. పురుషులతో పాటు తన కూతురును తీర్చి దిద్ది రాష్ట్ర స్తాయిలో నిలబెట్టిన కస్తూర్బా పర్వతగిరి బాలికల పాఠశాల నిర్వాహకులు బాధవి మేడం, ఉషా మేఢంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమ్మనాన్నల జ్ఞాపకార్ధంగా ఫ్రీజర్ బహుకరణ

### 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** నగరంలోని 55వ డివిజన్ సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని తమ అమ్మనాన్నల జ్ఞాపకార్ధంగా ఫ్రీజర్ బహుకరణ చేసినట్లుగా 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో పేదలు ఎవరైనా చనిపోతే వారిని ఫ్రీజర్‌లో ఉంచాలంటే సుమారు ఐదు నుడి ఆరువేల వరకు అవుతుందని అన్నారు. డివిజన్ ప్రజలకు తమ వంతు సహాయంగా కొంత వరకు మేలు చేయడానికి భీమారం, కోమటి పల్లి గ్రామాలకు ఉపయోగ కరంగా ఉండడానికి రెండు ఫ్రీజర్లను బహుకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు, బిఆర్ఎస్ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షుడు నమిండ్ల రవిందర్, బిఆర్ఎస్ నాయకులు నమిండ్ల అరుణ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బూర వెంకటేశ్వర్లు పంతులు చిలక సుధీర్, తాబేటి శ్రీధర్, సోషల్ మీడియా కన్వీనర్ జక్కుల రాహుల్ యాదవ్ తదితరులు నాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### ప్రతి డివిజన్‌లో ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రాలు

### దేశంలో ఏ హస్పత్రిలో నైనా ఆయుష్మాన్ భారత్ చెల్లుతుంది

### వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** దేశ ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ పేద ప్రజలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఆయుష్మాన్ భారత్‌ను వరంగల్ తూర్పులోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటే చేశామని ప్రజలు తప్పకుండా నమోదు చేసుకోవాలని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం 32వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఒంటెల ప్రసాద్ అధ్యతన నిర్వహంఇంచిన ఆయుష్మాన్ భారత్ సెంటర్‌ను కుసుమ సతీష్ బాబు ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ భీమా పేద ప్రజలకు ఒక వరం అని తూర్పు నియోజక వర్గంలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఉచితంగా అందించడానికి ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరొకి కార్డు వస్తుందని ఈ కార్డుతో సమారు 167 రకాల జబ్బులకు వర్థిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు రాష్ట్రం వరకు మాత్రమేనని కాని ఆయుష్మాన్ భారత్ లాంటి భీమా పథకాలు దేశంలోని అన్ని ఆస్టాల్లో చేల్లుబాటు అవుతుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోడానికి వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 24డివిజన్లలో ప్రతి ఒక్క డివిజన్‌లో మూడు రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ తదనంతరం ప్రత్యేక కేంద్రం అందుబాటులో ఉంచుతామని దీనిక డివిజన్ స్థాయిలోని ప్రతి ఒక్క బూతు స్థాయి అధ్యక్షుడు స్థానిక ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు పరమార్శ

**ఐనవోలు ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాడిపెల్లి కుమార స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికి బిజెపి నాయకులతో సమాచారం తెలుసుకున్న వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్ధిక సహాయం అంజేసి అన్ని వేళల్లో ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కన్నయ్య, కొండేటి సత్యం, చిర్ర శ్రీనివాస్, బండి శ్రీనివాస్, మాడిపెల్లి యాదగిరి, కుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కబడ్డీ పోటీలకు సహకరిస్తాం

### వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ బారి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** మండల కేంద్రంలో నిర్వహించే నేషనల్ కబడ్డీ పోటీలకు సహకరిస్తాం అని వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ బారి అన్నారు. శనివారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉనత పాఠశాల మైదానంలో జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్ ప్రవైట్ వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ బారి ముఖ్య అతిదిగా పాల్గొని బహుమతుల ప్రదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ జాతీయ కబడ్డీ పోటీలకు ప్రతిభా వంతులైన క్రీడాకారులకు తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని అన్నారు. ఈ క్రాడా కార్యక్రమాలను చూస్తుంటే తమ పాఠశాల బాల్యం గుర్తుకు వస్తుందని క్రికెట్ లాంటి ఆటలకు మక్కువ చూపుతున్న తరుణంలో గ్రమీణ క్రీడలైన కబడ్డీ, వాలీబాల్ లాంటివి కూడా యువకులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మారుపాటి మహెందర్ రెడ్డి, వ్యాయామశాల ఉపాధ్యాయులు పచ్చునూరి కరుణాకర్, చంటి తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.



## దామెర రోడ్డు పనులపై నిర్లక్ష్యం తగదు

### ఆరంభం దశలోనే అలసట ఏందుకు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11:** మండలంలోని తిమ్మాపూర్ గోపాల్‌పూర్ దామెర గ్రామాలకు మధ్య రోడ్డు పనులను పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హుస్నాబాద్ శాశన సభ్యులు సతీష్ కుమార్, జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్ ఆధ్వర్యంలో శంఖుస్థాసన చేశారు. ఇప్పటికి ఆరు నెలలు గడుస్తున్నా పనులు మందుకు సాగడం లేదని తిమ్మాపూర్ గోపాల్‌పూర్ దామెర కోతుల నడుమ గ్రామాలకు మధ్య మూడు నాలుగు కోట్ల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభించగా కోతుల నడుమ పనులు మోదలయ్యాయని కాని మిగతా గ్రామాల రోడ్డు పనులు ప్రారంభం కాక పోయేసరికి రోడ్డు సరిగా లేక పోవడంతో రాక పోకల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్థానిక సర్పంచ్, జడ్పిటిసి ప్రజా ప్రతినిధులు చోరవ తీసుకుని రోడ్డు పనులు ప్రారంభించాలని కోరుచున్నారు.



# రాజ్యాంగంపై గౌరవం లేని వ్యక్తులు నోరును అదుపులో పెట్టుకోవాలి



లింగాలఘణపురం, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : సచివాలయం, ప్రగతిభవన్ భవనాలను కూల్చి వేస్తామని జాతీయ పార్టీలకు చెందిన ఇద్దరు రాష్ట్ర శాఖల అధ్యక్షులు రాజ్యాంగంపై గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని లింగాలఘణపురం మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్క డా లేనివిధంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మి ంచి దానికి బీఆర్ఎస్ అంబేద్కర్ పేరు పెటు ్కుంటే కూల్చివేస్తామని బండి సంజయ్ పేర్కొ నడం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ అంటే గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపి ంచారు. మరో నేత రేవంత్‌రెడ్డి ప్రగతి భవన్‌ను పేల్చివేస్తామని సైకో మాదిరిగా మాట్లాడు తున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ధికోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకుంటే బండి సంజయ్ ఓర్వలేక పోతున్నారని విమర్శి ంచారు. అంబేద్కర్‌ను అవమానపరుస్తున్న బండిసంజయ్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ రేవంత్‌రెడ్డికి మతి భ్రమించిందని, ఇద్దరిని ఎర్రగడ్డలో జాయిన్ చేయాలని అన్నారు. తెలంగాణలో ఒక్కసీటు కూడా గెలువలేని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిళ వాడే భాష మార్చుకోవాలని, నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ య్యను విమర్శించడం సరికాదన్నారు. దళిత నాయకుడు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శించడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, నవాబుపేట కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్ తీగల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు ఉప్పల మధు, యూత్ అధ్యక్షులు గట్టగళ్ల శ్రీహరి, సోషల్‌మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి మహేందర్ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్



జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు లయన్స్ గవర్నర్ కన్న పరుశరాములు తెలిపారు. అవిభక్త వరంగల్‌జిల్లా పరిధిలోగల 320ఎఫ్‌తోపాటు తెలంగాణ రాష్ట్ర పరిధిలోగల ఏడు లయన్స్ జిల్లాల గవర్నర్‌ల సారథ్యంలో తొలివిడత ఇ వేస్ట్ వస్తువుల సేకరణ ఈనెల 13వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసలు ఇ వేస్ట్ అంటే ఏమిటి అంటే మనం వాడకుండా లైఫ్ అయిపోయిన, నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు అని, వాటిలో విషపూరిత పదార్థాల మిశ్రమం సగానికిపైగా ఇనుము, ఉక్కు, ప్లాస్టిక్‌లు, రాగి, అల్యూమినియం వంటి ఇతర లోహాలు ఉంటాయని, వీటిని తీసేయగా మిగిలిన వాటిలో పాదరసం, సీసం, కాడ్మియం, పాలిక్లోరినేటెడ్ బైఫినైల్స్ డయాక్సిన్‌లు వంటి ప్రమాదకరమైన పదార్థాలు ఉంటాయని వివరించారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రపంచవ్యాప్తంగా ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహిస్తుందన్నారు. దీంట్లో కలెక్ట్ చేసిన వస్తువులను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో భాగస్వాములు అయిన రిసైక్లింగ్ పార్టనర్స్‌తో కలిపి సేఫ్ డిస్పోజ్ చేయబడుతుందని తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో కన్నా ప్రింటింగ్‌ప్రెస్, దుర్గమ్మగుడిదగ్గర, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సూర్యాపేటరోడ్, సన్నీమెడికల్ హాల్ స్వర్ణకళామందిర్ రోడ్, మెన్స్‌క్లబ్ ఫ్యాషన్స్ హైదరాబాద్ రోడ్, గంగిశెట్టి చిరంజీవులు ఆడిటర్స్ ఓల్డ్ ఆంధ్రాబాంక్ దగ్గర తెలిపిన పాయింట్‌లలో ఈ బృహత్కర కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. వివరాలకోసం జిల్లా కోఆర్డినేటర్ కటంగురు రాంగోపాల్ రెడ్డి 94924477099 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# లబ్ధిదారులకు ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోవాలి



జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా తిరిగి మళ్లీ వార్డుల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. జనగామ జిల్లా సీపీఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గత ఐదుసంవత్సరాల కాలం నుంచి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో సంబంధిత అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులను మభ్యపెట్టి చివరకు మొండి చేయి చూపే ప్రమాదం ఉందన్నారు. మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి కాకముందే లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా చేస్తారని వారు ప్రశ్నించారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసే ఆలోచించాలని, మూడో విడత లబ్ధిదారులకు అప్పగించాలని వారు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో మూడోవిడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గోపి, విజేందర్, అజారుద్దీన్, వెంకటమల్లయ్య, కళ్యాణ లింగం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దరామన్‌చర్లలో పోలీసు కళాజాగృతి ప్రదర్శన

జనగామ రూరల్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దరామన్‌చర్ల గ్రామంలో శనివారం సాయంత్రం పోలీసు కళా జాగృతి ప్రదర్శన, నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రోడ్డు ప్రమాదాలు, చదువు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, డయల్100, గుట్కా, గంజాయి, డ్రగ్స్, సీసీకెమెరాల ఉపయోగాలు, మూఢనమ్మకాలపై మ్యాజిక్‌షో, యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ముసలి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా సైబర్ మోసాలపై నాటిక ప్రదర్శనను, 1930సైబర్ టోల్ నంబర్ గురించి వివరించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు



కానిస్టేబుళ్లు, కళాబృందం ఇన్‌చార్జి ఏఎస్ఐ నాగమని, కళాకారులు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రత్నయ్య, హోంగార్డు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి, పాల్గొన్నారు.

# జనగామ వార్త

## గరం గరంగా మండల సభ..

### -ప్రొటోకాల్ పాటించడం లేదని నిరసన తెలిపిన ఎంపీటీసీలు

### - నిధులు కేటాయించడం లేదని కాంగ్రెస్ ఎంపీటీసీల నిరసన




జఫర్‌గడ్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మండలపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం గరంగరంగా జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రడపాక సుదర్శన్ నిర్వహించారు. సభలో అధికారులు హాజరు కావడం లేదని నామ మాత్రంగానే హాజరవుతున్నారని సభ్యులు ఆరోపించారు. అంతేగాకుండా ప్రజా సమస్యలపై చర్చించుకోవాల్సిన సర్పంచ్‌లు హాజరుకాకపోవడం గమనార్హం. ఉప్పుగల్ ఎంపీటీసీ కొడారి కనకయ్య ఐసీడీఎస్ శాఖకు సంబంధించిన అధికారులు తమ గ్రామంలో అంగన్‌వాడీ మినీ సెంటర్ మంజూరైతే తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలకు ప్రొటోకాల్ పాటించడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలను వారి సొంతంగా ప్రారంభించు కుంటున్నారని సభలో తెలిపారు. అధికారులు ఎంపీటీసీలకు ఏ కార్యక్రమం జరిగినా సమాచారం అందించడం లేదని సభనుంచి ఎంపీటీసీలు వాకౌట్ చేశారు. దీంతో సభ కొద్దిసేపు ఆగిపోయింది. ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ కలుగచేసుకుని ఎంపీటీసీలకు నచ్చచెప్పి సభకు తీసుకవచ్చారు. అధికారులు ప్రభుత్వ కార్యక్రమం ఏదైనా ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీలు సంధ్య, రజిత తమకు రావాల్సిన నిధులు రాకుండా చేస్తున్నారని సభ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, వైస్‌ఎంపీపీ కనకయ్య, ఎంపీడీవో శ్రీధర్ స్వామి పాల్గొన్నారు.

## గౌడ ఐక్యసాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త : గౌడ ఐక్యసాధన సమితి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూడిద నర్సయ్యగౌడ్, యూత్ రాష్ట్ర అధ్యక్షులు తీగల సిద్దుగౌడ్, బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొల్లంపల్లి నాగేందర్, తీగల శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం నాయకులు మధు, వట్టిపల్లి సంపత్, గంగాధర్‌రాజు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి రూ.వంద కోట్లు

- ఇప్పటి వరకు రూ.42 కోట్లు మంజూరు
- కరోనా కష్టకాలంలో 5 వేల మంది విలేఖరులకు రూ.17 కోట్ల సాయం
- కొత్తగూడెంలో 15 ఎకరాల్లో విలేఖరులకు ఇళ్ల స్థలాలు
- పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమి కృషి
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ





కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారని, పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వంద కోట్లు కేటాయించిందని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జర్నలిస్టుల శిక్షణా తరగతులను చేపట్టారు. ఇందులో భాగంగా తొలిరోజు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని



జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం చెప్పిన విధంగా రూ.వంద కోట్లల్లో ఇప్పటి వరకు రూ.42 కోట్లు మంజూరు చేశారని, వాటిలో ఇప్పటి వరకు రూ.17 కోట్లు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. ఇంకా రూ.58 కోట్లు మంజూరు కావాల్సి ఉందని, విడతలు వారీగా మంజూరు అవుతాయన్నారు. మంజూరు చేసిన నిధుల మూలధనం నుంచి పాత్రికేయుల సంక్షేమానికి వినియోగిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఇనవపటి వరకు 490కి పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరుతో పాటు ప్రతీ నెలా రూ.3 వేలు పింఛన్, చదువుకునే పిల్లలకు వెయ్యి రూపాయలు ఉపకార వేతనం మంజూరు చేసినట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో 5 వేల మంది పాత్రికేయులకు రూ.7 కోట్లు సాయం అందించినట్లు చెప్పారు. జర్నలిస్టులు శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి చేస్తుందని అన్నారు. జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని, నిలబడి ముందుగా సాగాలని చెప్పారు. పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వసునతన్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సి ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా ఈ ఆరేండ్లలో 33 కోట్ల విలువైన వైద్య సేవలు పాత్రికేయులు వినియోగించుకున్నారని, సీఎం కేసీఆర్ ఖమ్మం సభలో చెప్పిన విధంగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు పంపిణీ ప్రక్రియను ప్రారంభించేందుకు రంగం సిద్ధం అయిందని, మరికొన్ని రోజుల్లో అన్ని జిల్లాల్లో పాత్రికేయులకు ఇంటి స్థలాలు ఇస్తామన్నారు. కొత్తగూడెంలో కూడా 15 ఎకరాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి గుర్తించారని, ఆధునిక జర్నలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని అన్నారు. అనంతరం సోషల్ మీడియా దోరణులు అనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ సుధాకర్‌రెడ్డి, గ్రామీణ వార్తలు అనే అంశంపై సీనియర్ జర్నలిస్టు రమణారావులు పాత్రికేయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, మారుతి సాగర్, యోగానంద్, విష్ణువర్ధన్, కల్లోజి శ్రీనివాస్, ఆకుతోట ఆదినారాయణ, వట్టికొండ రవి, నరసింహారావు, చంద్ర నరసింహారావు, షఫీ, బాలయోగి, రెహమాన్, వనజ, పాత్రికేయులు పాల్గొన్నారు. డీపీఆర్‌వో శ్రీనివాస్ మీడియా అకాడమీ



చైర్మన్‌కు మొక్కను బహూకరించి ఘనంగా సత్కరించారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు

ఆళ్లపల్లి (ప్రభాతవార్త): మండల కేంద్రంలో స్థానిక ఠాణాలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లకు ఏఎస్ఐ పదోన్నతి రావడంతో స్థానిక ఎస్ఐ రతీష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో సాలువతో సత్కరించి, విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లకు ఏఎస్ఐ పదోన్నతి రావడం మాకు ఎంతో హర్షనీయమని వారు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పోలీస్ సిబ్బందితోను ఆటు ప్రజలతోనూ ఎంతో మమేకమై వారితో ఉన్నారని, ఈ మండల కేంద్రంలో ప్రజలతోనూ యువకులతోను ప్రజా ప్రతినిధులతో ఎన్నో పరిచయ సంబంధాలను ఏర్పాటు చేసుకునానరని స్థానిక ఠాణాలో పోలీస్ సిబ్బందితో ఉన్నత అధికారులతో ఎంత గౌరవ మర్యాదలతో అందరు వాడిలా అనిపించుకున్నారని వారు అన్నారు. ఏఎస్ఐ వెంకటరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## నూతన అదనపు ఎస్ఐగా శ్రీను

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): బూర్గంపహాడ్ నూతన అదనపు ఎస్ఐగా భూక్య శ్రీను టేకులపల్లి నుండి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న అదనపు ఎస్ఐ రమణారెడ్డి టేకులపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## చర్ల ఎస్ఐగా పివిఆర్ సూరి

చర్ల (ప్రభాతవార్త): చర్ల అదనపు ఎస్ఐగా పివిఆర్ సూరి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడకు రానున్నారు. గతంలో ఇక్కడ నాలుగున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఎస్ఐ రాజువర్మ ఇటీవల సిఐ పదోన్నతి పొంది సిద్ధిపేట బదిలీ అయ్యారు. అప్పటి నుండి అదనపు ఎస్ఐ పోస్టును కాళీగా ఉండటంతో పోలీసు ఉన్నతాధికారులు రెండవ ఎస్ఐ నియమించారు. మావోయిస్టు ప్రాబల్యం ప్రాంతం కావడంతో చర్ల పోలీసన స్టేషన్‌ను సర్కిల్‌గా అప్ గ్రేడ్ చేసిన ప్రభుత్వం సిఐతో పాటు ఇరువురు ఎస్ఐలను నియమించారు. గత మూడు నెలలుగా పోస్ట్ కాళీ ఉండటంతో శుక్రవారం జరిగిన ఎస్ఐల బదిలీలలో భాగంగా ఇక్కడకు ఎస్ఐ సూరి రానున్నారు.

## ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చడం అన్యాయం

-జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్

పినపాక (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 11 కులాలను అక్రమంగా చేరుస్తూ, రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం గిరిజన బిడ్డలకు అన్యాయం చేయడమేనని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గొగ్గల రామకృష్ణ దొర అన్నారు. జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను అధ్యక్షతన శనివారం మండల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, వ్యక్తిగత పొకడలతో 11 కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రకటించిన అసలైన ఆదివాసుల జీవితాలలో చీకటిలో నెత్తివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, బోయ వాల్మీకి, కైత లంబాడీలు, కిరాతులు, సుదరులు, 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇప్పటికే ఎస్టీ జాబితాలో అక్రమంగా చేర్చుకోబడిన కొన్ని కులాలను తొలగించాలని పోరాటాలు చేస్తున్నామని అన్నారు. అసలే ఆదివాసీ గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని, ఇలాంటి తీర్మానాలు ప్రభుత్వాలు చేయడం గిరిజనుల అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. గిరిజన చట్టాలైన భూబదలింపు నిషేద చట్టం 1/59, 1/70, పేసా, చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో కలిసివచ్చే ఆదివాసీ, గిరిజన సంఘాలతో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా న్యాయపోరాటం కొనసాగించడానికి ఆదివాసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి సారయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేశీ శిక్షణ తరగతులు

-కంది సుబ్బారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పర్యటించిన డీలర్లు

పినపాక (ప్రభాతవార్త): మండల పరిధిలోని గొట్టిల్ల గ్రామంలో ఏడూళ్ళ బయ్యారంకు చెందిన కంది సుబ్బారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేశీ శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. శిక్షణ తరగతులలో భాగంగా పలు మండలాలలకు చెందిన ఆరవ విభాగానికి చెందిన డీలర్లకు శిక్షణ తరగతులను నిర్వహించామని బయ్యారం వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు తెలిపారు. కంది సుబ్బారెడ్డి సాగుచేస్తున్న వ్యవసాయ క్షేత్రంలో




పర్యటించిన డీలర్లు సెమీ ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, యాపిల్ బేర్, జామ, టమాటా తోటలను సనిశీలించి పంటల సాగు విధానం గురించి సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తాను అనుసరిస్తున్న వర్యలను డీలర్లకు సుబ్బారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దేశీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, పలు మండలాలకు చెందిన డీలర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలి



<u>భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త</u>

దేశంలోని బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్లు ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శనివారం భూపాలపల్లి రూరల్ మండలం ఎస్ఎం కొత్తపల్లి, చిట్యాల మండలం దూత్‌పల్లి గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఇతర నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రేస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై ఈడీ, సీబీఐ ద్వారా దాడులు చేయించటం జరుగుతుందని, నోటీసులు జారీ చేయటం జరుగుతుందని, కేసులు నమోదు చేసి బయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం పాలన సాగిస్తుందని, తెలంగాణలో సీఎం కేసిఆర్ కుటుంబ పాలన, రాజరిక పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను మరచి బూటకపు వాగ్ధానాలతో కాలయాపన చేస్తుందని అన్నారు. అధికారంలోకి రాకముందు అనేక వాగ్ధానాలను ఇచ్చి గద్దె ఎక్కిన అనంతరం వాటిని విస్మరించి పేద మద్యతరగతి వారిని ఇబ్బందులకు గురి చేస్తూ పలుమార్లు ధరలను పెంచిందని అరోపించారు. బీజేపి పాలనలో పేదవారు బతికే పరిస్థితి లేకుండా పోయిందని, కార్పోరేట్ సంస్థలకు మాత్రం సబ్సిడిలు ఇస్తూ, పేదలకు మాత్రం పన్నులు విధించటం జరుగుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటంబ పాలన సాగుతుందని, రానున్న రోజులలో బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, మహిళా కాంగ్రేస్ జిల్లా అద్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, ఇస్లావత్ దేవన్, బుర్ర కోమురయ్య తదితరులు పాల్గోన్నారు.




## చిన్నారులకు ఉచితంగా ఆపరేషన్లు

<u>భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త</u>



తీన్మార్ మల్లన్న టీం సోసైటి ఆద్వర్యంలో నిరుపేదలైన పలువురు చిన్నారులకు వివిధ రకాలుగా భాద పడుతున్న క్రమంలో పలు రకాల ఆపరేషన్లు చేయించగా టీన్మార్ మల్లన్న కలసి కృతజ్ఞతలు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా 7200 తీన్మార్ మల్లన్న టీం జిల్లా అద్యక్షుడు రవి పటేల్ ఆద్వర్యంలో ఆపరేషన్ చేసిన పిల్లలు తీన్మార్ మల్లన్నను కలవటం జరిగింది. ఇందులో నిరుపేదలైన వారు ఆనారోగ్యంతో భాదపడుతున్న వారికి ఆపరేషన్లు, ఇండ్లు లేని వారికి గృహ నిర్మాణం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నందున కృతజ్ఞతలు తెలిపారు.

# లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారం

<u>మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:</u>




మణుగూరు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారం అయ్యాయి. ఆయా పోలీసు స్టేషన్‌లో పోలీసులు నమోదు చేసిన కేసుల్లో నేరం అంగీకరించిన ముద్దాయిలకు రూ.3,12,200 జరిమాన విధించారు. సీసీ కాంప్రమైజ్ కేసులు 40, సీసీ అడ్మిషన్ 61, ఎక్సైజ్ 6, ఎన్ఐ యాక్టు 3, ఎంసీ 2, ఎస్‌టీసీ 130, ఇతర కేసులు11 మొత్తం 253 కేసులు పరిష్కారం అయ్యాయి. సీసీ అడ్మిషన్ కేసుల్లో రూ.1,17,000, ఎస్‌టీసీ కేసుల్లో రూ.1,95,200లు మొత్తం 3,12,200 జరిమాన విధించినట్లు తెలిపారు. తొలుత కోర్టు ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, ఏడూళ్ల బయ్యారం సీఐ బి.రాజగోపాల్, న్యాయ వాదులు రామ్మోహన్‌రావు, చిర్ర రవి, శైలజా, కందిమల నర్సింహారావు, పద్మావతి, జాడి చొక్కయ్య, సర్వేశ్వర్‌రావు, సంధ్య, సరస్వతి, మేదరమెట్ల శ్రీనివాసరావు, పోశం భాస్కర్‌రావు, బిక్కసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## 10వ రోజుకు చేరిన నిరాహారదీక్షలు

<u>భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త</u>

మాకు కేటాయించిన భూమిని మాకే కేటాయించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరాహారదీక్షలు శనివారం నాటికి 10వ రోజుకు చేరాయి. పట్టణంలోని సర్వేనెంబర్ 141లో 2013లో అప్పటి అధికారులు 47 మంది జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా అట్టి స్థలంలో కొంత మంది మున్సిపాలిటి అనుమతి మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టగా జిల్లా కలెక్టర్ అడ్డుకోవటంను నిరసిస్తూ పది రోజులుగా జర్నలిస్టులు నిరాహారదీక్షలు చేపట్టారు. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, స్వచ్చంద సంస్థలు మద్దతు తెలిపాయి. శనివారం అసెంబ్లీలో మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భూపాలపల్లి జర్నలిస్టులకు జరిగిన అన్యాయంను అసెంబ్లీలో ప్రస్తావించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శనివారం దీక్షలకు ఎంసిపిఐ నాయకులు బుర్రి కుమారస్వామి , ఎంఆర్‌పిఎస్ నాయకులు బట్టు విజయ్, తిరుపతి, రాజేందర్, ఆర్టిజన్ కార్మికులు ప్రసాద్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## కంటి వెలుగు కార్యక్రమ వివరాలు

<u>భూపాలపలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త</u>

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే వివరాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రకటించారు. ఈనెల 13న సూరారం, భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 8,24 వార్డులలో, ప్రేమ్‌నగర్, నాచారం ఈనెల 14న కోనరాంపేట, 15న కనుకునూర్, రామక్రిష్ణాపూర్ టి, 16న భూపాలపల్లి వార్డు నెంబర్ 14, 17న చంద్రుపల్లి, భాగర్థీపేట్, మల్లంపల్లి, కొత్తపేట గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమంను నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీతమ్మసాగర్ కరకట్ట పనలు అడ్డుకున్న రైతులు

<u>మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:</u>

మణుగూరు మండలంలోని మణుగూరు ఓసీ సమీపంలో గోదావరి ఒడ్డున జరుగుతున్న సీతమ్మసాగర్ కరకట్ట నిర్మాణ పనులను మణుగూరు రైతులు శనివారం అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం చెల్లించే వరకు తమ భూముల్లో పనులు నిర్వహించరాదని ఆందోళన నిర్వహించారు. నిర్వాసిత రైతులు యంత్రాలను అడ్డుకుని పనులు నిలిపివేసి బైఠాయించి నిరసన తెలిపారు.

## మొండికుంటలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమం

<u>అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.</u>

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు రాష్ట్రవాప్తంగా చేపడుతున్న పోలింగ్ బూత్ శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని శనివారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ రా ష్ట్రనాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్‌కమిటి మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం దారి మళ్ళిస్తూ,తమ నిధులుగా కేసీఆర్ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.అనంతరం రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను, కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను వివరించే ప్రజాగోస -బీజేపీ భరోసా కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,మొండికుంట పోలింగ్ బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్,మండల కార్యదర్శి సురకంటి గంగారెడ్డి,మండల నాయకులు బలబద్ర రామకృష్ణ,వేల్పుల నాగేంద్రం,చల్లంగి రాము, సురకంటి జీవన్‌రెడ్డి,కొమిరెల్లి సాయిరెడ్డి,కొరగట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్,బైక్ ఢీ కొని ఇద్దరు మృతి

<u>కరకగూడెం,ప్రభాతవార్త:</u>



ట్రాక్టర్,బైక్ ఢీకొని ఇద్దరు ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సీతారాంపురం గ్రామ శివారు వద్ద శనివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది..మృతుల కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం విద్యుత్ కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న బుగ్గా రవికుమార్(35)అతని స్నేహితుడు బాదే సంతోష్(23) కలిసి కరెంటు ఆఫీస్‌వద్ద నుండి ద్విచక్రవాహనంపై వెళుతుండగా జామాయిల్ లోడ్‌తో అనంతారం వైపు నుండి సారపాక వెళుతున్న ట్రాక్టర్‌ను సీతారాంపురం గ్రామం వద్ద బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఇరువ ్రరు మృతిచెందారు.వీరి అకాల మరణంతో కరకగూడెంలో గ్రామంలో విషాధ ఛాయ లు అలముకున్నాయి.





మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

## -సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి11.(ప్రభాత వార్త):* నిరుపేదలకు ఉపాధికోసం ఆనాడు కేంద్రప్రభుత్వం మాహాత్మజాతీయ ఉపాధిహామి పథకాన్ని అమలు చెస్తే నేడు కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చెసేందుకు కుట్ర చెస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చేపూరి గణేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత కూలీలకు కొనుగోలు శక్తి పెరుగడానికి దోహదపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని ఇలా చెయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ పథకానికి నిధుల కేటాయింపు పట్ల పక్షపాతం వహిస్తున్నారని దేశవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 2కోట్ల మంది గ్రామీణ పేదలు ఉపాధిహామి పని కోసం ధరఖాస్తు చేసుకోగా పనిలేదన్న పేరుతో దొంగలెక్కలు చూపెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల కార్యదర్శి దెడ్డల రాంమ్మూర్తి, కుర్రమహేష్, నాగెల్లి సురేష్, ఇస్లావత్ జోగ్య,బాలు,బ్రహ్మం, సుధాకర్, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చారిటి చేయూత



*కురవి,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* ఆర్థికస్థోమత లేక వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి వారికి ఆర్థికంగా సహాయం చెయాలన్న ధృడసంకల్పంతో వికలాంగులకు సర్వేంట్స్ ఆఫ్ చారిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో సంస్థ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వికలాంగులకు పది కిలోల బియ్యంతోపాటు వంటసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి సయ్యద్‌ఖాజా, సర్వేంట్ ఆఫ్ చారిటి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాతర్‌పాల్, రాజు,గుండు రవి పలువురు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ ద్వారానే న్యాయం



*కురవి,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* స్వరాష్ట్రం కోంస సకలజనులు పోరాడి సాదించుకున్న రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబానికే న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్యామల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పెదల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే సాధ్యమవుతుందని రానున్న రోజుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు రాజ్‌ఫుత్, ఎడ్ల వెంకన్న, ఎంపిటిసి బోడ శ్రీనివాస్, అక్కినపల్లి లింగన్న,ముత్తిలింగం, అభినాష్,సోను,నవీన్, సాయికుమార్, కళ్యాణ్,బిక్షపతి,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలి



*కురవి,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* అట్టడుగుస్థాయి నుండి వ్యాపారవెత్తగా ఎదుగుతున్న ఎరుకల సంఘం రాష్టనాయకుడు కుతాడి శ్రీనివాస్‌ను అరెస్ట్‌చెయడం హేయమైన చర్య అని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుతాడి శ్రీనివాస్ కుమారుని వివాహం జరుగుతున్న సమయంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సంఘం తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరం వీరస్వామి, మండల నాయకులు వెంకన్న, స్వామి, కృష్ణ, నాగన్న, వీరభద్రం, ప్రశాంత్,మురళి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఫలితాలు సాదించాలి

*మహబూబాబాద్, ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):*



ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఫలితాలు సాదించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్రప్రభుత్వం పదొవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతలు నిర్వహిస్తున్నామని, ఈ సమయంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఇచ్చేందుకు నిదులు మంజూరు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. ఉపాద్యాయుల బదిలీలు, పదోన్నతులలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి భూక్య రమోజినాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సభ్యులు సామాజిక సేవలో ముందుండాలి

*హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 11:* విధ్య వైద్యం వృత్తిలో ఉన్న వాసవి మాత క్లబ్ క్లబ్ సభ్లులు సామాజిక సేవలో ముందుండాలని నగర మాజీ మేయర్ గుండా ప్రకాశ్ రావు అన్నారు. శనివానం హసన్‌పర్తి మండలం వాసవి మాత క్లబ్ నూతన కార్యర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిదిగా జిల్లా గవర్నర్ శ్రీమతి రవ్వ గీత, జిల్లా అధ్యక్షుడు చిదర కరంచంద్, పాల్గొని వారితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ అనేది గురుతర భాధ్యతకంటే గొప్పదని వాసవి క్లబ్ సభ్యులు విధ్య, వైద్యం పలు రంగాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ అరోగ్యమైన వాతావరనం, జ్ఞానంతో కూడిన సమాజానికి అవసరం అయ్యే వృత్తిలో ఉన్నవారని అన్నారు. సమాజ సేవలో మంచి గుర్తింపు సాధించాలని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ జాయింట్ సెక్రెటరి దొడ్డ మోహన్ రావు, ఇంటర్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకినాల రాజేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి సునీత, కోశాధికారి శైలజ, వైస్ గవర్నర్ సాంబమూర్తి, ఆర్‌సి బెలిదె లక్ష్మన్, జెట్‌సి అప్పని శంకర్, ప్రముఖ కవి మాదారపు వాణిశ్రీ, పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

*మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 11:* రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కార్మిక భవణ నిర్మాణం చేపడుతామని అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ప్రకటన చేసిన కేసిఆర్ చిత్ర పటానికి భవన నిర్మాన రంగాల కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, హన్మకొండ జిల్లా కమిటి అద్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. కార్మిక భాందవ్యుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల పక్షపాతిగా నిరూపించు కున్నాడని అన్నారు. కార్మికులతో కలిసి అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ దాస్యం వినయ్ బాస్కర్‌కు కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. జిల్లాకో కార్మిక భవణాల నిర్మానం ప్రకటనతో తెంగాణ రాష్టంలోని ప్రతి కార్మికుడు కెసిఆర్‌కు ఋణపడి ఉంటాడని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వడ్డెపల్లి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



*మరిపెడ,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* రానున్న ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒ సైనికుల్లా పనిచేయాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాద్యులు రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలైన దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి,ఏక కాలంలో లక్ష రుణమాఫి ఎమ్మాయ్యాయని ప్రశ్నించారు. రాష్టంలో కేసీఆర్, డోర్నకల్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాటల గారడీతో ప్రజలను మోసం చెస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు శ్రీనివాస్, దాసరోజు రాజు, రజినికాంత్, వీరభద్రం, రమేష్, భట్టునాయక్,బి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,కరుణాకర్‌రెడ్డి,తాజుద్దీన్,రవి, ఐలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూముల జోలికోస్తే సహించం



*మరిపెడ,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* గిరిజన రైతుల భూముల జోలికోస్తే సహించేది లేదని బహుజన సమాజ్‌వాదీపార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తేజావత్ అభినాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని గుర్రప్పతండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయం సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నూతన నిర్మాణం పేరుతో గిరిజనుల భూములను లాక్కొవడం సరికాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే నిక్షేపాలను కార్పోరేటన సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టడం దారుణమన్నారు. అనంతరం గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో భారతి, రాందాస్, ప్రవీణ్,సుదీర్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17నుండి మహా పాదయాత్ర ఎర్రదండు లాంగ్‌మార్చ్



*మహబూబాబాద్(నెహ్రూసెంటర్),ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):* కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మార్చి 17నుండి ఏప్రిల్ 17వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ఎర్రదండు లాంగ్‌మార్చ్‌ను నిర్వహించడం జరుగుతుందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని, ఖాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, ములుగులో గిరిజన యూనివర్సిటిని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ యాత్ర సాగుతుందన్నారు. ప్రజలంతా అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చెయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి,వెలుగు శ్రావన్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పదవి కోసం పార్టీ మారిన ఎర్రబెల్లి

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి11, ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలుగుదేశం పార్టీలో ఎన్నికై మంత్రి పదవుల కోసం బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన నువ్వు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని కాంగ్రెస్‌పార్టీ మం డల అధ్యక్షుడు చెవిటి సుధాకర్, పట్టణ అధ్య క్షుడు సోమ రాజశేఖర్ అ న్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డిని విమర్శించె అర్హత ఎర్రబెల్లికి లేదని, ప్రత్యేక తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి పదవి తెచ్చుకోవడమే కాకుండా ఆనాడు తెలంగాణను విమర్శించడం, ప్రత్యేక తెలం గాణకు వ్యతిరేకంగా మాట్లాడడమే కాకుండా ముఖ్య మంత్రి చంద్ర శేఖర్‌రావును విమర్శించిన వ్యక్తివి నువ్వు అని దీన్ని ప్రజలు మర్చిపోలేదని గుర్తుచేశారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కందాటి అచ్చిరెడ్డి, బిసిసెల్ జిల్లా కార్యదర్శి నలమస సమ్మయ్య గౌడ్, ఒబిసి సెల్ మండల అధ్యక్షుడు దికొండ శ్రీనివాస్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, రాంపల్లి రవి పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజేపితో కలిసిరండి

నర్సింహులపేట, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త




ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజేపితో కలిసిరండని డోర్నకల్ నాయకులు ఈవి ప్రసాద్ అన్నారు.మండల కేంద్రంలో బిజేపి భరోసా యాత్ర పేరిట గ్రామగ్రామాన శక్తి కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. శనివారం అధ్యక్షులు బల్లూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...రాష్ట్రంలో కేసిఅర్ కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. నీళ్ళు, నిధుల, నియ మకాలు అనే నినాదాలతో తెచ్చుకున్న తెలంగాణలో ఒక్క కేసిఅర్ కుటుంబానికి తప్పా ఎవ్వరికి ప్రయోజం లేదన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిదులన్నీ కేంద్రప్రభుత్వమే ఇస్తుందని, రాష్ట్ర ప్రభు త్వం ఒక్క పైసాకూడ ఇవ్వడం లేదన్నారు. కేసిఅర్‌ను గద్దెదింపినప్పుడే అందరికి నీళ్ళు, నిధుల, నియమకాలు వస్తాయన్నారు. దళితులకు 3ఎకరాల భూమిని పంచేదిపోయ్యి ధరణి పేరుతో భూములను లాక్కోని వేలాదికోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ది చెందుతున్నారు. మూతపడ్డ రామగుండం ఎరు వుల కర్మాగారాన్ని రూ.63వందల కోట్లతో రైతుల కోరకు తెరిపించి ఎరువుల కొరతను తీర్చిన మహానీయుడు నరేంద్రమోడీ అన్నారు. నేడు వందేమాతరం రైలును తీసుకొచ్చి చౌకదరకే సుదూర ప్రయాణాన్ని స్వల్పకాలంలో చేరుకుంటున్నారన్నారు. ప్రతి కార్యకర్త బిజేపి బలోపేతం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆలకుంట్ల జంపయ్య, దొనికెన వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, బిజేవైఎం అధ్యక్షులు దారెల్లి సంజయ్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు భూక్య వాసు, సతీష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధరణను చూసి ఓర్వలేకే రేవంత్‌రెడ్డిపై విమర్శలు

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త

ఈ నెల 7న ఉమ్మడివరంగల్ జిల్లా ములుగు ప్రాంతంలోని సమ్మక్క సారలమ్మ పుణ్యక్షేత్రం నుండి పిసిసి అధ్యక్షుడురేవంత్‌రెడ్డి హాత్ సె హాత్ జోడోయాత్ర చెపట్టగా ప్రజాధరణ చూసి ఒర్వలేక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు లక్ష్మి నారాయణనాయక్ అన్నారు. శనివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉమ్మడివరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అవినీతి అక్రమాలను రేవంత్‌రెడ్డి బయటపెడుతారనే భయంతోనే విమర్శలు చెస్తున్నారని, జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేస్థాయి వ్యక్తులు విమర్శించడం సిగ్గుచేటన్నారు.



ఇప్పటికైనా నోరు అదు పులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చ రించారు. ఈ సమావేశంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు అమ్యనాయక్, ఆయా మండలాల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, పెద్ది కృష్ణమూర్తి, అశోక్‌రెడ్డి, మేకల కుమార్, సంతోష్, కుమారస్వామి, మధు, అశోక్‌రెడ్డి, లింగన్న తదితరులు ఉన్నారు.

# హామీలను అమలు చేయడంలో కేసిఅర్ విఫలం : బిజేపి

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి రెండవసారి అధికారంలోకి వచ్చిన సిఎం కేసీఆర్ ఏ ఒక్క హామీలను అమలు చేయడంలో కేసిఅర్ విఫలం చెందాడని బిజెపి కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని ప్రజాగోస బిజెపి భరోసా యాత్రలో భాగంగా అన్నారం క్రాస్‌రోడ్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పట్టణ అధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షుతన నసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అసమర్ధ పాలన వల్ల మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ ఐదుకోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా తయారుచేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య, పాకనాటి దామోదర్‌రెడ్డి, లేక రాంమ్మోహన్‌రెడ్డి, రంగు రాములు, పరిపాటి రాంమ్మోహన్‌రెడ్డి, శంకర్, శ్రీమాన్, రవిబాబు,కుమార్,సురేష్,కోటేశ్వర్, మహేందర్, రాజశేఖర్, సోమన్న, యాకయ్య, రాజేష్, విజయ్‌కుమార్, రాజు, నవీన్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మండలంలో కొనసాగుతున్నకంటివెలుగు

దంతాలపల్లి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



గత నెల 19నుండి ప్రారంభమైన కంటివెలుగు కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలల్లో కొనసాగుతుంది. దానిలో భాగంగా శనివారం మండలంలోని కుమ్మరికుంట్ల, దాట్ల గ్రామాలల్లో ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రంలోని వైద్య సిబ్బంది కంటిపరీక్షలు నిర్వహించి దూరపు చూపు ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చెస్తున్నారు. అదేవిదంగా కంటివెలుగు కార్యక్రమం మూడు నెలల పాటు నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్య ఉన్న వారు వైద్యఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యులను సంప్రదించి పరీక్షలు చెయించుకోవాలని వైద్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధు, చలపతి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధికసాయం

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త



గ్రామస్థులు మిత్రుల సహకారంతో సేవా ట్రస్ట్ ద్వారా మండలంలోనే వెంకటాపురం గ్రామానికి చెందిన సేవాట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న శనివారం పట్టణంలోని అంబేద్కర్‌కాలనీకి చెందిన గుండె అయిలయ్య దహన సంస్కారం కోసం ఆర్ధికసాయం అందించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన ఐలయ్య కుటుంబానికి మనవత్వంతో దాతలు ముందుకు వచ్చి సహాయం చెయడం సంతోషంగా ఉందని పెర్కొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

అనంతగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఏలుగూరి శ్రీలక్ష్మి కబడ్డి నందు, గాదె సంజన వాలీబాల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 17వ తేదీన మధ్యప్రదేశ్‌లో జరిగే ఆరవ యూత్ గేమ్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక అయినట్లు ఎస్‌విజెసి ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ కరీంనగర్ కోచ్ గాదె వేణుగోపాల్ తెలిపారు. అనంతరం నేపాల్‌లో ఈ నెల 24 నుండి నిర్వహించే యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఇరువురు అర్హత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి, సంజనలను గ్రామస్తులు శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులు: క్రీడల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్న శ్రీలక్ష్మి, సంజన ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. 17న మధ్యప్రదేశ్‌కు వెళ్లేందుకు సుమారుగా రూ. 20 వేలు అవసరం ఉండడంతో మట్టిలో మాణిక్యాలు లాంటి విద్యార్థినిలు క్రీడల్లో రాణిస్తూ మన రాష్ట్రం తరపున మంచి ప్రతిభ కనబరిచేందుకు సిద్ధంగా ఉన్నా ఆర్థికంగా లేకపోవడంతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.

# చెక్‌డ్యాంను పరిశీలించిన ఐబి అధికారులు

### కొత్త చెక్‌డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు

**'వార్త' ప్రభావం**

గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామ సమీపంలోని గుండ్లవాగు చెక్‌డ్యాంను ఐబి అధికారులు పరిశీలించారు. ఇరవై సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ చెక్ డ్యాం ఒక పక్క కూలిపోయి నిరుపయోగంగా ఉంటున్నది. ఫలితంగా ఈ చెక్‌డ్యాం నీటి నిల్వ సామర్థ్యాన్ని ఉపయోగించుకొని పంటలు సాగు చేసుకున్న రైతులు గత కొన్ని సంవత్సరాలుగా ఆ సౌకర్యాన్ని కోల్పోయారు. ఈ క్రమంలో చెక్‌డ్యాం దుస్థితి గురించి 'గుండ్లవాగు చెక్‌డ్యాంపై నిర్లక్ష్యం' అనే శీర్షికన ఈనెల 4న 'వార్త' లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒలు చెక్‌డ్యాంను పరిశీలించి నివేదిక అందజేయాలని ఐబి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఐబి ఇఇ సమ్మిరెడ్డి, డిఇఇ ఉపేందర్‌ల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారుల బృందం గుండ్లవాగు ప్రాంతానికి వెళ్లి కూలిపోయి ఉన్న చెక్‌డ్యాంను పరిశీలించారు. సంబంధిత రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చెక్‌డ్యాంకు చెందిన కొలతలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఐబి డిఇఇ ఉపేందర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ గుండ్లవాగు చెక్‌డ్యాం పరిస్థితికి చెందిన వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కూలిపోయిన చెక్‌డ్యాం స్థానంలో కొత్త చెక్‌డ్యాం నిర్మించే అవకాశాలు ఉన్నాయని, అయితే ఇది శాఖాపరమైన అంశాలతో ముడిపడి ఉందని అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు తాము మాత్రం పూర్తిస్థాయి నివేదికలు అందజేయనున్నట్లు తెలిపారు. చెక్‌డ్యాంను సందర్శించిన వారిలో ఎఇ శేఖర్, డబ్ల్యుఐ మహమ్మద్, తిమ్మాపురం రైతులు పాల్గొన్నారు.




వార్త
గుండ్లవాగు చెక్‌డ్యాంపై నిర్లక్ష్యం

# ప్రజా సమస్యలను ఆందోళన చేసైనా పరిష్కరిస్తాం

**- కాంగ్రెస్ నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో రామగుండం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ద్వారా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఆందోళనలైనా చేపడుతామని కాంగ్రెస్ నాయకులు ముస్తాఫా అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తి సందేశాన్ని ప్రతీ ఇంటికి చేరవేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఐదు రోజులుగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర 5వ రోజులుగా 10 డివిజన్లలో విజయవంతంగా కొనసాగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. చేతనైతే ఈ ప్రాంతంలో మిరిచ్చిన హామీలు ఏ ఒక్కటైనా పరిష్కరించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో కనీసం ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. స్వచ్ఛమైన గాలిని ఒసిపి 5 బ్లాస్టింగ్‌తో దుమ్ము, ధూళితో కలుషితమై ప్రజలు రోగాల భారీ పడుతున్నారని, ఎస్‌టిపిలు లేక డ్రైనేజీల వాటర్ నేరుగా గోదావరిలో కలిసి కలుషితం అవుతుందని, కలుషిత వాటర్ సరఫరా చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్న ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతాయరని అన్నారు. వీటిపై శ్రద్ధ పెట్టి పరిష్కా రానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇండస్ట్రీయల్ కారిడార్, ఐటి పార్కు వీటి గురించి ప్రతిపక్ష పార్టీగా తాము నిలదీస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత మరిచి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, అనవసరంగా విమర్శలకు దిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రామగుండంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని సమస్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సమావేశంలో గట్ల రమేష్, యుగంధర్,రవి యాదవ్, పంజా శ్రీనివాస్, సతీష్, వినోద్, శ్రీనివాస్, సత్యప్రసాద్ తదితరులున్నారు.




## మున్నూరుకాపులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

ప్రభాతవార్త,గంగాధర...

తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న కాపులకు ప్రత్యేక గుర్తింపును ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాపుల సంక్షేమ కోసం వేయి కోట్లు కెటాయించాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లలో సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి మండల,నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని డిమాండ చేశారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం బాధ్యులు దశరథం , రాష్ట్ర నాయకులు ఆరె మహేందర్,నాయకులు మద్దెపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన తెలంగాణ కేసరి జర్నలిస్టు రాచర్ల సుమన్ తండ్రి రాచర్ల భూమయ్య ఇటీవల గుండెపోటుతో, రిటైర్డ్ ఆర్డీఓ బచ్చువాల వెంకటరాములు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు తిరుమల గంగాధర్‌గౌడ్, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా చంద్రమౌళి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా రావి కోటేశ్వర్ లింగం,మండల అధ్యక్షునిగా సోన్నాయి వెంకట చంద్రమౌళి,ఉపాధ్యక్షులుగా అనుముల అనంతరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా సిద్ధం సదానందం,కోశాధికారిగా శ్రీమంతుల కొండల్,కార్యవర్గ సభ్యులుగా వీరగొని రమేష్ గౌడ్,మేకల మల్లేష్,మెట్టు మధుకర్,బాలే శివప్రసాద్‌లు ఎన్నికైన వారిలో ఉన్నారు. మండల కేంద్రంలో శనివారం రోజున జరిగిన ప్రెస్ క్లబ్ ప్రత్యేక సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. తోటి పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తామని,తోటి పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న శ్రీమల్లన్న బోనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలోని శ్రీమల్లన్న స్వామి జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మల్లన్న స్వామి పల్లకిసేవను పుర వీధుల గుండా ఊరేగించగా, పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులతో పాటూ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలోని జర్నలిస్టులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాలు చేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని ఇటీవల జరిగిన పలు బహిరంగ సభల్లో సిఎం కెసిఆర్ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమం గురించి స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించకపోవడం విచారకరమన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం తగదన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, వారి పిల్లలకు ఉన్నత విద్య అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విశయంలో సంబంధిత శాఖల అధికారులు జవాబుదారీతనం, పారదర్శకత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బోర్డు సమావేశానికి ఆహ్వానించాలని కోల్ ఇండియాకి దిశా నిర్దేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి విషయంలో కోల్‌కత్తా హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఐఎన్‌టియుసిని వేజ్‌బోర్డు సమావేశానికి ఆహ్వా నించాలని ఆదేశిస్తూ కోల్ ఇండియా యాజ మాన్యానికి కోల్‌కత్తా హైకోర్టు దిశా నిర్దేశం చేసింది. ఈ నెల 10న కోల్‌కత్తా హైకోర్టు నుంచి కోల్ ఇండి యా స్థాయిలో జరిగే జెబిసిసిఐ వేతన ఒప్పంద సమావేశాలకు ఐఎన్‌టియుసి కూడా ఆహ్వానించాలని డైరెక్షన్ ఇచ్చింది. దీన్ని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అధికారికంగా ప్రకటించారు. దీంతో కోల్ ఇండియా స్థాయిలో జరిగే ప్రతీ జెబిసిసిఐ మీటింగ్‌లో ఐఎన్‌టియుసి అవకాశం ఉంటుంది. కోల్ కత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, యూనియన్ శ్రేణులు హర్షం ప్రకటించారు.

## యువత క్రీడల్లో రాణించాలి

కథలాపూర్, ప్రభాతవార్త



విద్యార్థులు, యువత విద్యతో పాటూ క్రీడల్లో సైతం రాణించాలని వేములవాడ నియోజకవర్గ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని యువత క్రికెట్ బ్యాట్స్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గంగారెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో సుందరకాండ పారాయణం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో గల శ్రీఆంజనేయస్వామి ఆల యంలో 2వ రోజు సుందరకాండ పారా యణం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు శ్యాం సుందర్, శ్రీకాంత్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు గుండ్లోజి రాజయ్య, హరీష్, గంగనర్సు-నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు

## రామప్పలో విద్యార్థుల సందడి

## భక్తులతో కిటకిటలాడిన రామప్ప దేవాలయం

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయంలో ఆదివారం విదేశీయులతో, భక్తులతో, విద్యార్థులతో సందడిగా మారింది. పలువురు విదేశీయులు, విద్యార్థులు, భక్తులు సందర్శించగా ఆలయ అర్చకులు హరిశర్మ, ఉమాశంకర్లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దారిదాపు 5వేల సంఖ్యలో భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు భక్తులకు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ



సభ్యులతో, స్నేహితులతో కలిసి ఫోటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకుని పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

# ఘనంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం



**చిల్పూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను అర్చకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణంలో భాగంగా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీమాన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులందరికి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అన్నదాన దాతలు తరుణి, సంతోషి, ఆసిక, హాసిని, నిర్మల, హైదరబాద్ వాస్తవ్యులు అన్నదానం చేశారు.

# డీఈఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన యూత్ ఫర్ యాంటి కరప్షన్

## జవహర్ నగర్ మోడల్ స్కూల్ టీచర్లను బదిలీ చేయాలి

## యూత్ ఫర్ యాంటీ కరప్షన్

## ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు

**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరినీ బదిలీ చేయాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు పంబిడి శ్రీధర్ రావు అన్నారు. జవహర్ నగర్ మోడల్ స్కూల్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి ఆయన శనివారం జిల్లా కలెక్టర్‌కు, డిఈఓలకు ఫిర్యాదు చేశారు. మోడల్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయ పోస్ట్ కోసం నిరంతరం గొడవలు జరుగుతున్నాయని, విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే గొడవలకు దిగి రోడ్డెక్కడం బాధాకరంగా ఉందని ఆయన తెలిపారు. మోడల్ స్కూల్‌కు ప్రధానోపాధ్యాయ పోస్ట్ కేటాయించకపోవడంతో మొదటి నుండి నేటి వరకు ఇంచార్జీ పాలన కొనసాగుతుందని, ప్రధానోపాధ్యాయ కుర్చీ కోసం ఒకరినొకరు విమర్శించుకుంటూ విద్యార్థుల ముందే గొడవలకు దిగుతున్నారని ఆయన వినతి పత్రం లో పేర్కొన్నారు. ఇప్పటికే ఇద్దరు ఇంచార్జీ పోస్ట్ నుంచి తప్పుకోవడం జరిగిందని, ఈ క్రమంలో ఇటీవల మరో ఉపాధ్యాయుడు ఇంచార్జ్ తీసుకున్నాడని, సదరు వ్యక్తి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఇంచార్జీ పోస్ట్ నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అయ్యాడని అన్నారు. అది మనసులో పెట్టుకొని గతంలో ఇంచార్జీగా వ్యవహరించి తప్పుకున్న వ్యక్తులు నేడు ప్రస్తుతం ఇంచార్జీగా కొనసాగుతున్న వ్యక్తిని కూడా పోస్ట్ నుంచి తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగానే గత నెల రోజుల నుంచి పాఠశాలలో నిరంతరం గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుత ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కూడా ఉపాధ్యాయుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కనీసం మాట్లాడే విధానమే సక్రమంగా ఉండదని, పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రు లతో సైతం దురుసుగా ప్రవర్తిస్తాడని, పాఠశాలలో విద్యాబోధన కూడా సక్రమంగా కొనసాగడం లేదని, ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి పాఠశాలలో గొడవలకు దిగుతున్నారని శ్రీధర్ రావు తెలిపారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థుల ముందే గొడవకు దిగుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే సిలబస్ పూర్తికాకపోవడమే ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో పెట్టాల్సిన ఉపాధ్యాయులే క్రమశిక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు



హైదరాబాద్ వెళ్లి జేడీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విచారణ జరిపి గొడవలకు కారకులైన ఉపాధ్యాయులందరినీ వేరే చోటికి బదిలీ చేయాలని శ్రీధర్ రావు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:**

వివిధ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం చెసుకోవడం కోసమే నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్ తెలిపారు. శనివారం జిల్లాకేంద్రంలోని కోర్టు ఆవరణలో న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో నాలుగు బెంచ్‌ల ద్వారా కేసుల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులు లోక్ అదాలత్‌ను వినియోగించుకోని కేసుల పరిష్కారానికి ఇది చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి యు.తిరుపతి, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, పిపి సిహెచ్ వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రవికుమార్, ఎజిపిలు, ఎపిపిలు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. -రాజీ,పరిష్కారం అయిన కేసులు: 127క్రిమినల్ కేసులు, 12సివిల్ కేసులు, 13వాహన ప్రమాధబీమా కేసులు, 227బ్యాంకు రికవరి కేసులు, 3బిఎస్ఎన్ఎల్ కేసులు, 730పిట్టి కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డాయి.

# ఏజెన్సీ అభివృద్ధికి మండల కమిటీ ప్రగతి బాటలు

## మండల పార్టీ ద్వారానే అన్ని పనులు

## ప్రతి గ్రామానికి సమాచారం అందేవిధంగా చర్యలు

## కార్యకర్తల నుండి మండల స్థాయి నాయకుడి దాక సూచనలు

## గ్రామాల సమస్యలను జడ్పీదృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం ..

## మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గోవిందనాయక్

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మండల కమిటీ ప్రెసిడెంట్ దండగుల మల్లయ్య, గ్రంధాలయ జిల్లా కమిటీ చైర్మన్ గోవిందనాయక్ అన్నారు. మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. మండల పార్టీ ద్వారానే అన్ని సూచనలు, పనులు చేయబడతాయని అన్నారు. ప్రతి గ్రామానికి సమాచారం అందేవిదంగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఏ సమావేశం నిర్వహించినా కార్యకర్తల నుండి మండల స్థాయి నాయకుడి దాక సూచనలు ఇవ్వబడతాయని అన్నారు. గ్రామాల సమస్యలను జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్ళి తద్వారా మంత్రి ద్వారా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎవ్వరూ అధైర్య పడవద్దని, సంయమనం పాటించినట్లు అయితే అందరికి న్యాయం జరిగే విదంగా అధిష్టానం చూస్తుందని అన్నారు. ఏ విషయం జరిగినా మండల కమిటీ ఆధ్వర్యంలో పనులు జరుగుతాయని జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రజనీకర్‌రెడ్డి, తాడ్వాయి ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ బండారు చంద్రయ్య, సీనియర్ నాయకురాలు సోమ నాగమ్మ, కల్లూరి లక్ష్మయ్య, సలేందర్, మండల అధికార ప్రతినిధి ఆలేటి జైపాల్, కామారం గ్రామకమిటీ అధ్యక్షుడు కొర్నిబెల్లి శేషగిరి, సీనియర్ నాయకుడు మైపాల్‌రెడ్డి, మేడారం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, మండల సీనియర్ నాయకుడు లింగాచారి, బంధాల సర్పంచ్, ఉయికే మోహన్‌రావు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను మానసికంగా వేధిస్తున్నారు

## మోడల్ స్కూల్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్

**ములుగు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**



మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ అయాజ్ ఖాన్‌లు తనను మానసికంగా వేధిస్తున్నారని కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కరుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ అనైతికంగా ప్రవర్తిస్తున్నారని, మాటల్లో చెప్పుకోలేని విధంగా నన్ను వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. తాను గత 6 సంవత్సరాలుగా ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నానని, సదరు ఇద్దరు వ్యక్తులు నిత్యం వ్యక్తిగత దూషణకు దిగుతూ తనను అగౌరవపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తన వ్యక్తిత సమస్యలను పదే పదే ప్రస్తావిస్తూ తనని మానసికంగా ఎంతో ఒత్తిడికి గురిచేయడమే గాక, విద్యార్థుల ముందు ఆత్మన్యూనతకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. అవర్లీ బేస్‌డు టీచర్స్ మరియు కాంట్రాక్ట్ టీచర్స్ పట్ల కనీసం గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆయన వాపోయారు. ఉపాధ్యాయులను బెదిరించడం, అగౌరవపచడం వారిద్దరికీ నిత్యకృత్యమైందని ఆయన తెలిపారు. ఇంటర్ సీఈసీ గ్రూపులో వ్యక్తిగత శ్రద్ద తీసుకొని అడ్మిషన్స్ అయ్యేలా చేస్తే నువ్వు పాస్ చేపిస్తావా ఇంత మందిని అంటూ వెటకారం చేయడం జరుగుతుందని అన్నారు. అటెండర్ చేసే పనులు చేస్తున్న కూడా, కనీసం శ్రమకు గుర్తింపు ఇవ్వకుండా వ్యక్తిగతమైన విషయాలను అందరి ముందు పదే పదే ప్రస్తావిస్తూ తను నానా ఇబ్బంది పెడుతున్న కరుణాకర్, అయాజ్ ఖాన్ లపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. తనకు న్యాయం చేయకుంటే కోర్టును ఆశ్రయిస్తానని ప్రవీణ్ తెలిపారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రఘునాథపల్లి క్రీడాకారుల ప్రతిభ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో గంట నర్సయ్య స్మారక జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో రఘునాథపల్లి క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి ద్వితీయ బహుమతి పొందిన సందర్భంగా శనివారం క్రీడాకారులను జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ అభినందించారు. కబడ్డీలో గెలుపొందిన బహుమతిని గ్రామపంచాయతీకి ఇవ్వడం జరిగింది. పోకల శివకుమార్ మాట్లాడుతూ రానున్న రోజులలో రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని ప్రథమ స్థానంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రఘునాథపల్లి క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన వారికి హామీ ఇచ్చారు.